## ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

16 లో..






# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 10, అక్టోబర్ 2025 16 పేజీలు


# ఆశలు అడియాశలే




రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేపిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రిఒక్కసారిగా నిలిచిపోయింది. ఉదయం నుంచి నామినేషన్‌హడావుడి కొనసాగుతుండగా, సాయంత్రానికి హైకోర్టు తీర్పురావడంతో అభ్యర్థుల ఆశలు అడియాశలయ్యాయి. ఆరువారాలపాటు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనుండటంతోరాజకీయ వర్గాలు షాక్లో మునిగిపోయాయి.



2 లో..

- స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే   జీవో నెంబర్ 9 పై స్టే విధింపు
- హైకోర్టులో రెండు రోజులుగా కొనసాగిన విచారణ
- హైకోర్టు స్టే తో ఆరువారాల పాటు నిలిచిపోనున్న ఎన్నికలు
- కౌంటర్ దాఖలకు ప్రభుత్వానికి ఆరు వారాల గడువు   పొద్దునే నామినేషన్ దాఖలు
- సాయంత్రానికి ఎన్నికల ప్రక్రియకు బ్రేకులు  ఉసూరుమంటున్న ఆశావాహులు
- ఆగిపోనున్న ఎన్నికల హడావిడి

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

నీతి అయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు

16లో..



## జనగామ జిల్లాకు పెర్ఫార్మన్స్ అవార్డు

గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లాకలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

16లో...



## 12న పల్స్ పోలియో



8 లో..



## ఆశలు అడియాశలే

**హైకోర్టు స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేకులు...**

జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఊహించని మలుపు తీసుకున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి, నామినేషన్ల దాఖలు ప్రారంభమైన రోజే, హైకోర్టు జోక్యం చేసుకోవడంతో మొత్తం ఎన్నికల ప్రక్రియపై పెద్ద అనిశ్చితి నెలకొంది. జీవో నెంబర్ 9పై దాఖలైన పిటిషన్లపై విచారణ అనంతరం హైకోర్టు స్టే ఆర్డర్ జారీ చేయడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలపై ఆరువారాల పాటు నిలుపుదల అమలులోకి వచ్చింది.

**జీవో నెంబర్ 9 వివాదానికి కేంద్రబిందువు..**

బీసీ రిజర్వేషన్ల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్.9 ఈసారి ప్రధాన వివాదాంశంగా మారింది. ఈ జీవోలో రిజర్వేషన్ శాతం కేటాయింపు విధానంపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, పలు పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లలో రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 243(డీ) ఆర్టికల్‌ను ఉల్లంఘించిందటూ వాదనలు వినిపించగా, హైకోర్టు ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని భావించింది. హైకోర్టు ప్రభుత్వం నుంచి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ఆరు వారాల గడువు మంజూరు చేసింది. అప్పటి వరకు ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ తాత్కాలిక స్టే ఇచ్చింది.

**పొద్దునే నామినేషన్లు , సాయంత్రానికి షాక్...**

జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి నామినేషన్లు దాఖలు చేయడానికి తరలివచ్చారు. వివిధ మండల కేంద్రాల్లో హెల్ప్‌డెస్క్‌ల వద్ద రద్దీగా కనిపించిన అభ్యర్థులు, సాయంత్రానికి మాత్రం షాక్‌లో మునిగిపోయారు. హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల అధికారులు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు అందుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ మొదలైె కొన్ని గంటల్లోనే ఇలా నిలిచిపోవడం అనుకోని పరిణామని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**న్యాయపరమైన పోరాటానికి సిద్ధం..**

హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన మార్గాల్లో పోరాడేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలగకుండా ప్రయత్నాలు కొనసాగుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బీసీ రిజర్వేషన్ల అంశం న్యాయపరంగా సుస్థిరమైనదని, తగిన ఆధారాలతో కోర్టులో వాదనలు వినిపించనున్నట్లు సమాచారం.

**ఉసూరుమంటున్న ఆశావాహులు..**

మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాల్లో పోటీకి సిద్ధమైన అభ్యర్థులు ఇప్పుడు హైకోర్టు స్టే తో సందిగ్ధంలో పడ్డారు. నామినేషన్ దాఖలు చేయకముందే ఖర్చులు పెట్టినవారు, ప్రచార ఏర్పాట్లు ప్రారంభించినవారు ఇప్పుడు ఏమవుతుందోనని తలలుపట్టుకుంటున్నారు. పది రోజులు కష్టపడి అన్ని ఏర్పాట్లు చేసుకున్నాం, ఈ తీర్పుతో మళ్లీ ఆరువారాల గ్యాప్. రాజకీయ ఉత్సాహం మొత్తం తగ్గిపోయిందనినామినేషన్ల ప్రక్రియకు సిద్ధమైన పలువురు అభ్యర్థులు ప్రభాతవార్తతో వాపోయారు. ఎన్నికల నిర్వాహకుల్లో అయోమయం..హైకోర్టు స్టేతో జిల్లా ఎన్నికల అధికారులు కూడా ఇబ్బందిలో పడ్డారు. ఎన్నికల సిబ్బంది, పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు అన్నీ సిద్ధంగా ఉండగా, ఒక్క ఆదేశంతో అన్ని ప్రక్రియలు నిలిచిపోయాయి. కలెక్టర్లు, ఆర్వోలు తదితరులు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల కోసం వేచి చూస్తున్నారు.

**ఎన్నికలపై హైకోర్టు తీర్పు తీవ్ర ప్రభావం ...**

ఈ స్టే నిర్ణయం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభావం చూపనుంది. రాబోయే ఆరు వారాలపాటు రాజకీయ చర్చలు, లెక్కలు కొత్త మలుపులు తీసుకోవడం ఖాయం. స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న న్యాయపరమైన ఆటంకం అభ్యర్థుల ఆశలకు తాత్కాలికంగా బ్రేకులు వేసింది. హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు రాజకీయ రంగం అంతా నిరీక్షణ మూడ్‌లోకి వెళ్లిపోయింది.

## ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

**-- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ చందు, డిప్యూటీ డిఎంహెచ్ఓ తో కలిసి జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, ఫార్మసీ రూమ్ ను, లేబర్ రూమ్, రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు విషయాల పై దిశా నిర్దేశం చేశారు. ఎన్సిడి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్సిడి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని, టిబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏసిఎఫ్ క్యాంప్ లు పెట్టి, స్పూటమ్ సంపుల్స్ ను సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే తీయించాలని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మహిళలందరూ పాల్గొనేలా చూడాలని, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బిపి, షుగర్ మందులు ప్రైవేటుగా వాడే వారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని, తద్వారా వారిని ఆర్థిక భారం నుంచి తప్పించవచ్చుని, ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పని చేస్తాయని పేర్కొన్నారు. అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయి కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా రైస్ మిల్లులో ప్రత్యక్షమైన సివిల్ సప్లై రాష్ట్ర కమిషనర్

అధికారుల్లో కలవరం చెలరేగింది. తనిఖీల సమయంలో కమిషనర్ ప్రతి విభాగాన్నీ పద్ధతిగా పరిశీలించారు. ధాన్యం నిల్వల్లో తేమ శాతం సక్రమంగా నమోదవుతున్నదా, రైతులకు తక్షణ చెల్లింపులు జరుగుతున్నాయా, రవాణా ఏర్పాట్లు సమయానికి ఉన్నాయా వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. తొలత వలిగొండ మండలం నాగారం గ్రామంలోని వాసవి రైస్ ఇండస్ట్రీని ఆకస్మిక తనిఖీ చేయడానికి సంబంధిత శాఖల అధికారులకు ఎటువంటి సమాచారం చేరకుండానే కమిషనర్ ప్రత్యక్షమయ్యారు. వాస్తవంగా వాసవి రైస్ మిల్లులో రికార్డుల నిర్వహణ తీరుతోపాటు ధాన్యమును దిగుమతి చేసుకొని సీఎంఆర్ ను సకాలంలో ప్రభుత్వానికి ఎగుమతి చేయడం పట్ల కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు .గత ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యానికి సంబంధించిన సిఎంఆర్ ను ఎగుమతి చేయడంతో పాటు రబీ సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ ఎగుమతి చేయడంలో 65 శాతానికి చేరుకోవడం పట్ల కమిషనర్ మిల్లి యజమాని కర్ణాకర్ ను అభినందించారు.

**రైతు ధాన్యం విలువ తగ్గకూడదు...**

పండించిన ధాన్యానికి రైతుకు రావలసిన న్యాయమైన ధర ఇవ్వాలని. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కన్నా తక్కువకు కొనుగోలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, రైతులు కేంద్రాల వద్ద ఎక్కువసేపు ఎదురుచూడకుండా సకాలంలో కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు.

**మిల్లర్ల సమస్యలకు స్పందన..**

పర్యటన సందర్భంగా మిల్లర్లు కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. సిఎంఆర్ సరఫరాలో జాప్యం, రవాణా సదుపాయాల లోపం, విద్యుత్ ఖర్చులు పెరగడం, బోనస్ బకాయిలు విడుదల కాకపోవడం వంటి అంశాలపై కమిషనర్ దృష్టికి తీసుకుపోయారు .దీనిపై కమిషనర్ మిల్లర్లను ప్రభుత్వం భాగస్వాములుగా భావిస్తోందని, మీ సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు వెళ్తాం, బోనస్ బకాయిల విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**ఫీల్డ్ అధికారుల్లో కొత్త ఉత్సాహం..**

కమిషనర్ పర్యటన తర్వాత ఫీల్డ్ అధికారుల్లో ఒక కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. రికార్డుల నమోదు, గోదాముల నిర్వహణ వంటి అంశాలపై సివిల్ సప్లై శాఖ కమిషనర్ ఆరా తీసి అందుకు సంబంధించిన సివిల్ సప్లై శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు .రాష్ట్రవ్యాప్తంగా సమీక్షకు సిద్ధం..యాదాద్రి పర్యటనతో ప్రారంభమైన ఈ తనిఖీలను త్వరలోనే ఇతర జిల్లాలకు కూడా విస్తరించనున్నట్లు కమిషనర్ సూచించారు. నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కూడా ఇలాంటి ఆకస్మిక పర్యటనలు ఉండనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## బాధిత ఉపాధ్యాయ కుటుంబానికి పిఆర్టియు చేయూత

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న సోమ నగేష్ అనారోగ్య కారణాలతో మృతి చెందడం వలన బాధిత కుటుంబాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గురువారం పరామర్శించారు. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కారుణ్య నియామకంలో భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనివార్య కారణాల వలన మరణించిన సందర్భంలో సంఘం పక్షాన వారి కుటుంబానికి అండగా ఉంటూ సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును అందిస్తున్నామని, కష్ట కాలంలో ఉన్న కుటుంబానికి కొంత ఓదార్పు, తోటి ఉపాధ్యాయుల సహకారం ఉంటుందనే ధీమా ఆ కుటుంబానికి కలిగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాకాల ప్రభాకర్ రెడ్డి, జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి, ఇల్లందకుంట మాజీ అధ్యక్షులు అచ్చె మురళి, సిరిసేడు ప్రధానోపాధ్యాయులు జగదీశ్వం తదితరులు పాల్గొన్నారు.

## నువ్వెంత... అంటే... నువ్వెంత

**రచ్చకెక్కిన అధికారపార్టీ విభేదాలు....**

**హుజూర్నగర్ లోని ఒక దాబాలో నాయకుల రభస...?**

**సీనియర్ నాయకుడు యువ నాయకుడు మధ్య మాటకు.... మాట..**

**సోషల్ మీడియాలో వైరల్ అయిన నాయకుల మధ్య వివాదం**

హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 9, ప్రభాతవార్త :

నియోజకవర్గం కేంద్రమైన హుజూర్నగర్ పట్టణంలో ఒక మండలానికి చెందిన అధికార పార్టీ నాయకుల మధ్య వివాదం జరిగింది.... ఒక దశలో నువ్వెంత అంటే నువ్వెంత.... అనే స్థాయిలో అధికార పార్టీ నాయకుల మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సమన్వయ కమిటీల సభ్యులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికార పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ఇతర నాయకులు సానుభూతిపరులు హాజరయ్యారు. ఒక మండలం సమన్వయ కమిటీ సభ్యులతో, విడివిడిగా, గ్రూప్ సభ్యులందరికీ కలిసి మంత్రి సమావేశ నిర్వహించారు. ఈ సమావేశాలు వాడివేడిగా సాయంత్రం వరకు జరిగాయి.. ఈ సమయంలో రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలకు స్టే ఇచ్చినట్లు వార్తలు రావడంతో మండలాలకు చెందిన నాయకులంతా వెళ్లిపోయారు. నేరేడుచర్ల మండలానికి చెందిన కొంతమంది నాయకులు పట్టణ శివారులోని ఒక దాబాలో కూర్చుని మాటామంతి చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మరో ఒక యువ నాయకుడు అక్కడ చేరుకున్నారు. ఒక విషయంలో సీనియర్ నాయకుడికి యువ నాయకుడికి మధ్య వివాదం తలెత్తినట్లు సమాచారం. నువ్వెంత అంటే నువ్వెంత అని మంత్రి దగ్గరనే తేల్చుకుందాం అంటూ పెద్ద ఎత్తున గొడవకు దిగినట్లు తెలిసింది. మాటకు మాట పెరిగి రభసగా మారినట్లు తెలిసింది. దీంతో సదరు సీనియర్ నాయకుడు వెంటనే గొడవకు సంబంధించిన విషయాన్ని మంత్రికి చెప్పినట్లు సమాచారం. ఈ విషయం సోషల్ మీడియాలో కూడా వైరల్ అయింది. దీంతో కొద్దిసేపట్లోనే నియోజకవర్గం అంతా ఈ వివాదం పై ప్రచారం జరిగింది. అంతకుముందు మధ్యాహ్నం నుంచి ఏడు మండలాలకు సంబంధించిన సమన్వయ కమిటీ సభ్యులతో మంత్రి సమావేశం నిర్వహించగా దాదాపు పోటీలో పాల్గొనే అభ్యర్థుల విషయాలు ఒక కొలిక్కివచ్చినట్లు తెలిసింది. ఒక్క గరిడేపల్లి మండలం విషయం మాత్రమే సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు సమాచారం. అయినప్పటికీ గరిడేపల్లి మండలం లో అభ్యర్థుల ఎంపికపై ఒక కొలిక్కి రాకముందే ఎన్నికలకు హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలియడంతో నాయకులంతా ఎవరికివారు తమను వెళ్లిపోయారు. నేరేడుచర్ల మండల నాయకుల మధ్య దాబాలో వివాదం జరిగిన విషయం సర్వత్ర చర్చనీయాంశమైంది.

# స్థానిక ఎన్నికలపై స్టే విధించిన హైకోర్టు

-ఆశావాహుల్లో నిరాశ

-తీర్పు కోసం నాలుగు వారాలు ఆగాల్సిందే

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. 42శాతం బిసి రిజర్వేషన్‌పై ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు హైకోర్టుకు వెళ్లిన నేపథ్యంలో ఇరుపక్షాల వాదనాలు విన్న ప్రధాన న్యాయమూర్తి ఎన్నికలపై స్టే విదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు వరాల వరకు ప్రభుత్వం సమాదానం చెప్పాలని కోర్టు ఆదేశాల జారీ చేసింది. అప్పటి



వరకు ఎలాంటి ఎన్నికలు ఉండవని స్పష్టం చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ హైకోర్టు తీర్పు తర్వాత కొనసాగుతుందో లేదోనని పోటీ చేసే అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

**-ఆశావాహులకు ఎదురైన నిరాశ:**

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఆగమేఘాల మీద వివిధ రాజకీయ పార్టీలు సమావేశాలు ఏర్పాటు చేసి అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమైయ్యారు. ఇప్పటికే పలువురు సీట్లు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర హైకోర్టు స్థానిక ఎన్నికలపై స్టే విధిస్తూ తీర్పు ఇవ్వడంతో ఆశావాహులు ఒక్కసారిగా నిరాశ, నిస్పృహకు లోనైయ్యారు. అంతేగాకుండా ఆశావాహులు టికెట్‌లు దక్కించుకునేందుకు కొంతమేర ఖర్చు చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా నాలుగు వారాల తర్వాత హైకోర్టు ఇచ్చే తీర్పుపై ఎన్నికల భవితవ్యం ఆధారపడనుంది.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అసలైన వామపక్ష నాయకుడు రంగన్న

**బయ్యారం,అక్టోబర్9,ప్రభాతవార్త:**



బయ్యారంలో అసలైన వామపక్ష నాయకుడు పుసులూరి రంగన్న అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం సారక్క శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ సిపిఐ మండల కార్యదర్శి పుసులూరి రంగన్న సంస్మరణ సభలో సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శి హేమంతరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్యలు మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో అందరి మన్ననలు పొంది సిపిఐ పార్టీ అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి రంగన్న అని ఎన్ని కష్టాలు ఎదరైనా పార్టీని వీడకుండా పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. అతని మరణంతో మండలంలో పార్టీకి తీరని లోటని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీలత, లక్ష్మి, నాయకులు శ్రీనివాస్, నంబూరి మధు, రాజన్న, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, మూల మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టం ప్రజల హక్కు

-తహశీల్దారు నాగరాజు

**బయ్యారం,అక్టోబర్9,ప్రభాతవార్త:**



సమాచార హక్కు చట్టం ప్రజల హక్కు అని ఏ శాఖ నుండి అయినా సమాచారం తీసుకునే హక్కు ప్రతి పౌరునికి ఉందని బయ్యారం తహశీల్దారు నాగరాజు అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా రెవెన్యూ సిబ్బందితో గురువారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, హక్కుల గురించి వివరించామన్నారు. ఈ నెల 5నుండి 12వరకు సమాచార చట్టం వారోత్సవాలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఈ చట్టం ద్వారా సమాచారం తెలుసుకోవచ్చని గతంలో ఈ అవకాశం లేదని 2005 సమాచార హక్కు చట్టం ద్వారా అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సందీప్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ, సీనియర్ అసిస్టెంట్‌లు, జిపిఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రహల్లాద్ సేవలు చిరస్మరణీయం

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్9,ప్రభాతవార్త:**

తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బి.ప్రహ్లాద్ గురువారం హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహంలో అనారోగ్యంతో కన్నుముశారని వారు చేసిన సేవలు చిరస్మరణీయమని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సెంట్రల్‌ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో మున్సిపల్ కమిషనర్ పాల్గొని ప్రహల్లాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రహ్లాద్ ఎంతో నిబద్ధతతో తనదైన శైలిలో ఉద్యోగుల ప్రయోజనాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని అలాంటి వ్యక్తి నేడు మనమద్య లేకపోవడం విచారకరం అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ ఉపేందర్, మేనేజర్ శ్రీధర్, రఘు, లత, సుధాకర్, రమేష్, వెంకటేశ్వర్లు, రాజు, విజయ్, ఉపేందర్‌లతో పాటు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్9,ప్రభాతవార్త:**




మహబూబాబాద్ మున్సిపాలిటిలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్నలు అన్నారు. గురువారం కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకోవడం జరుగుతుందని ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాలు మాత్రం మారడంలేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రతి కార్మికునికి గ్లౌజులు, రైన్‌కోట్స్, బూట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని యెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, మనోహర్, సైదులు, శ్రీను, పుష్పరాజ్, జగన్, శ్రీకాంత్, పద్మ, వీరన్న, వెంకన్న, రాము, ముత్తమ్మ, విజయ్, అశోక్, రజినికుమార్, శ్రీధర్, కృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్9,ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ జెట్పిటిసి స్థానానికి మొదటి రోజు నామినేషన్ దాఖలైంది. స్వతంత్ర్య అభ్యర్థిగా ఎల్ది మల్లయ్య మహబూబాబాద్ జెడ్పిటిసి స్థానానికి గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆర్.వో మధుసూదనరాజుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.



## నామినేషన్ ప్రక్రియ పరిశీలన

**బయ్యారం,అక్టోబర్9,ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో గురువారం ఎంపిడివో కార్యాలయంలో నామినేషన్‌ల స్వీకరణ సందర్భంగా కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించేందుకు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు నర్సింహారెడ్డి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ సంబందిత విషయాలపై అధికారుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, ఇంచార్జ ఎంపిడివో దైవదీనం, తహశీల్దారు నాగరాజు తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**చిన్నగూడూరు,అక్టోబర్9,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, గర్భిణిలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లమ్మ హాజరై మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా ఎలాంటి రోగాలు దరిచేరవని, పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత ఆధ్వర్యంలో గర్భిణిలు, బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు సంపత్‌కుమార్, సిడిపిఓ తేజ కళ్యాణి, ప్రాథమిక ఆరోగ్య అధికారి ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, ఆయాలు పాల్గొన్నారు.




# తుక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలను పెంపొందించుకోవాలి

**-మహదేవపూర్ ఐసిడిఎస్**

**సిడిపిఓ రాధిక రెడ్డి**

**మహముత్తారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

తక్కువ ఖర్చులతో ఎక్కువ పోషక విలువలను పెంపొందిచుకోవాలని మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. గురువారం మహముత్తారం మండలంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడిపిఓ రాధిక రెడ్డి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ వీణ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సీడిపిఓ రాధిక రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస రావు హజరయ్యారు. ఈసందర్భంగా సీడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ..పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. తక్కువ ఖర్చులతో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, వంటి వాటిని గర్భవుతులు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని, దాని వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని వివరించారు. గర్భిణీ దశ నుండి బిడ్డ 2సంవత్సరాల వరకు 1000రోజుల ప్రాముఖ్యత పట్ల వివరించారు. ముర్రుపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీలు, కిశోర బాలికలు రక్తహీనత భారిన పడకుండా తగిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు.







అనంతరం ఎంపీడిఓ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. గర్భిణీ, బాలింతలు, పిల్లలు రోజు తినే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని వివరించారు. నీతి అయోగ్ ఇండికేటర్స్‌లో మహముత్తారం మండలం 100% ఉండేలా అందరూ పనిచేయాలని, అప్పుడే మండలానికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ ఎం.నాగరాణి, బి.రమాదేవి, కె.శివరాణి, పోషణ అభియాన్ బిసి స్వప్న, ఇరిగేషన్ ఏఈ, ఏపిఎం, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ టీచర్స్, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# అటవీ జంతువులకు ఉచ్చులు పెడితే చర్యలు తప్పవు

**-మహదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు**

**-25మంది అటవీ జంతువుల వేటగాళ్ల సిఐ కౌన్సిలింగ్**

**మహదేవపూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



అటవీ జంతువుల కోసం ఉచ్చులు పెట్టే వేటగాళ్లను మహదేవపూర్ పోలీసులుబైండోవర్ చేశారు. మహదేవపూర్ మండల పరిధిలో గల అంబట్‌పల్లి, ఎన్కపల్లి, సూరారం, రాపల్లికోట, కిష్టారావుపేట, పెద్దంపేట గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తులు అడవి జంతువుల కోసం అడవిలో ఉచ్చులు బిగిస్తున్నారని తెలియగా గురువారం మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్‌లు ఆయా గ్రామాలకు చెందిన అనుమానాస్పద 25 మందిని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అడవి జంతువులకు ఉచ్చులు పెట్టడం నేరమని, వాటి వలన మనుషులు కూడా గాయపడడం లేదా మరణించే ఆస్కారం ఉందని, ఎవరైనా అడవిలో ఉచ్చులు పెట్టినా, పెట్టే వాళ్లకు సహకరించినా వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఆ తర్వాత వారందరిని మహదేవపూర్ తహశీల్దార్ ముందు హాజరు పరుచగా, వారందరికీ ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలకు పూచికత్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మహముత్తారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని కోనంపేట గ్రామానికి చెందిన మడప మల్లిక(39) అనారోగ్యంతో ఇటీవల మరణించగా కోనంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు చీడం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇష్టం మురళి, కమిటీ సభ్యులు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మల్లిక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిరుపేద అయిన మల్లిక కుటుంబానికి, గ్రామ కమిటీ, ప్రజల సహకారంతో 50కిలోల బియ్యం, 15కిలోల వంట నూనె, ఇతర గృహ అవసరాలకు సంబంధించిన సరుకులను సహాయంగా అందజేసినట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామ కమిటీ అందించిన సహాయానికి మృతురాలి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ముఖ్య సలహదారులు మడప సమ్మయ్య, చీడం రాజయ్య, చీడం సత్యం, పైడి, మోహన్, గజ్జి రఘుపతి, తడాండ్ల రామ్మూర్తి, మడప పోషయ్య, తొర్రెమ్ లక్ష్మణ్, మడప చంద్రక్క, ఇప్పల అంజి, మడే సతీష్, ఇష్టం ప్రవీణ్, చీడం శ్రీకాంత్, అన్వేష్, వంశీ, చింటు, రవి, తదితరులు ఉన్నారు.



# బోర్లగూడెంలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**మహముత్తారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో బంజారాల పండుగ తీజ్ ఉత్సవాల్లో మహిళా కాంగ్రెస్ మహముత్తారం మండల అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా తీజ్ ఉత్సవ ప్రత్యేక శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో వారితో పాటు డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ వావిళ్ల పాపయ్య, నాయకులు శ్రీనివాస్, రామ్‌సింగ్ నాయక్, కిషన్, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుని కలిసిన అక్బర్‌ఖాన్

**మహదేవపూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్‌ఖాన్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు స్థానిక రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం. మంత్రి శ్రీధర్‌బాబును అక్బర్‌ఖాన్ కలవడంపై మండలంలో హట్ టాపిక్‌గా మారింది.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**పినపాక,ప్రభాత వార్త,అక్టోబర్ 09.**



మండల పరిధిలోని ఎల్జి రెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలను భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట ఆకస్మిక తనిఖీ చేశారు.ఆశ్రమ పాఠశాల సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వాతావరణంలో జరుగుతున్న మార్పుల వల్ల కురుస్తున్న వర్షాలకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం భోజనం సకాలంలో అందించాలని ఆదేశించారు.ఆశ్రమ పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత హెచ్ఎం వార్డెన్ బాధ్యత వహించాలని సూచించారు.పాఠశాల పరిసరాలతోపాటు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్,డార్మెటరీ,డైనింగ్ హాల్ అయన పరిశీలించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థినీలను స్వయంగా అడిగి తెలుసుకున్నరు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు క్రమశిక్షణ కలిగిన చదువుతోపాటు మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని,వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట విద్యార్థినిలు ఎవరు బయటకు రాకూడదని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని అందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎం ను ఆదేశించారు.ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయడానికి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఏఎన్ఎం లకు సరఫరా చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి విద్యార్థినిలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని, ప్రతిరోజు విద్యార్థినిల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఏఎన్ఎం కి సూచించారు.డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో పాల్గొంటున్నందున పాఠశాల పరిసరాలు,తరగతి గదులలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో సంబంధిత హెచ్ఎం వార్డెన్లకు మందలించి వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేసి పూర్తిస్థాయిలో శుభ్రం చేయించాలని తాసిల్దార్ కు ఆదేశించారు.విద్యార్థినిలకు సమయానుకూలంగా వంట చేసి పెట్టడానికి కొత్తవారిని తాత్కాలికంగా నియమించుకోవాలన్నారు.కంప్యూటర్ క్లాసులను పరిశీలించారు.విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని వారి చదువుకు భంగం కలగకుండా చూడాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థినిలకు సరఫరా చేసేముందు హెచ్ఎం,ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం వీరా కుమారి,వార్డెన్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు విజ్ఞాన సామాజిక విలువలు పెంపెంపొందించుకోవాలి

**-మోటివేషనల్ స్పీకర్**

**కజాంపురం దామోదర్**

నెక్కొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



విద్యార్థులు విద్యతోపాటు సమకాలీన సామాజిక విలువలు, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. గురువారం నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కళాశాల స్థాయిలో సమాజం తల్లిదండ్రులు, గురువులు హర్షించని అసాంఘిక కార్యక్రమాలవైపు పోకూడదని, విద్యార్థులు విద్యపట్ల ఆసక్తిపెంచుకోవాలని, అన్నారు. ఉద్వేగభరితమైన ఆలోచనలు కలిగే ఈ వయస్సులో సరియైన దిశలో మళ్లించాలని, అందుకోసం మనం గొప్పగొప్ప శాస్త్రవేత్తల, తత్వవేత్తల జీవితాలను చదివి స్ఫూర్తిని పొందాలని అన్నారు. పేదరికపు భావదాస్యంనుండి ఉన్నతస్తితివైపు ఎదగాలనే దృష్టికోణం విద్యార్థులకు ఉండాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకనుగుణంగా దైనందిన చర్యలను, అలవాట్లను మార్చుకొని ఎదగాలని అన్నారు. ఉన్నతంగా ఎదగాలంటే ఉన్నతమైన ఆలోచనలు చేయాలని సూచించారు. అత్యంతవిలువైన చదువును నిరక్ష ్యం చేయకుండా శ్రద్ధ కనబరుస్తూ గమ్యంవైపు సాగాలని అన్నారు. లెండి, మెల్కొండి, గమ్యం చేరేదాకా విషమించకండి అని చెప్పిన స్వామి వివేకానదుని బోధనలు ఆచరణీమని అన్నారు. కార్యక్రమా నికి అధ్యక్షతవహించిన దామెర నర్సయ్య (రిటైర్డ్ డి.ఎస్.పి) మాట్లాడుతూ దిన దినం మన విలువల ను పెంచుకునేవిధంగా మన ఆలోచనలు ఉండాలని, తగ్గిపోయే విధంగా ఉండకూడ దని, తల్లిదండ్రులు గర్వించేలా ఎదగాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కరుణా శ్రీ అధ్యక్షతవహించగా సంస్థ కార్యదర్శి తేరాల యుగంధర్, కళాశాల అధ్యాపకులు పి. శారద, పి. ఆనందం, డా. వి. ప్రభాకర్, పి. రంజిత్ కుమార్, పెండ్లి అశోక్ కుమార్, వై. సంపత్, పి. ఉమారని, వి. శ్రీలత, కె. భీమేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన బాస్కర్‌ని సారంగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కామ శోభన్‌బాబు, నాయకులు, గోగుల ప్రకాష్‌రెడ్డి, కుంట రాజ్‌కుమార్, గద్దె కృష్ణంరాజు, బొంత రాజిరెడ్డి, సౌడారపు సారంగపాణి, చొప్పరి భాస్కర్, అశోక్, శ్రీనివాస్, రాజశేఖర్, రమేష్, ప్రదీప్, ఆడెపు అనిల్, ఆజేందర్, చెవ్వాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. రాభోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలన్నారు. తప్పుడు హామీలతో ప్రజలను పాలకులు మోసం చేస్తున్నారన్నారు. అనంతరం బాకీ కార్డులతో ప్రతి ఇల్లుల్లు తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, గ్రామ నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు దొనపాటి జనార్ధన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కత్తి యాకాంబ్రం, బీరం ప్రభాకర్‌రెడ్డి, పాలడుగుల చంద్రమౌళి, ఈదుల అశోక్, మోహన్‌రావు, సింగతి కార్తిక్, తెప్ప శంకర్, అనిల్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టానికి 20 ఏళ్లు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



సమాచార హక్కు చట్టం 2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర గవర్నర్ జిష్ను దేవ్ వర్మ పాల్గొని వర్చువల్ గా అన్ని జిల్లా కలెక్టర్లలో లైవ్ టెలికాస్ట్ ద్వారా సందేశాన్ని తెలియచేసారు. ఈ వీడియో లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డిప్యూటీ కలెక్టర్ కుశీల్ వంశీ (ట్రైనీ)వర్చువల్ గా తిలకించడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ 2005 వారోత్సవాలలో జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించడమైనది. ఈ కార్యక్రమం అనుసరించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ఆర్టిఐ దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్లియరెన్స్ చేస్తూ అడిగిన సమాచారాన్ని నిష్పక్షపాతంగా పారదర్శకంగా సమాచారాన్ని ఇవ్వాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కార్యాలయాలలో ఆర్టిఐ సమాచారం అధికారులు పిఎఒ, పిఒ ల పేర్లు వివరాలు టెలిఫోన్ నంబర్లతో సహా పూర్తి సమాచారం ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు, పి.ఐ.ఓ.లు, ఎ.పి.ఐ.ఓ.లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్‌డెడ్ అయిన యువకుడు

**- ఆరుగురి జీవితాల్లో వెలుగులు**

**నింపిన యువకుడి తల్లిదండ్రులు**

రఘునాథపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్ అయిన యువకుడి అవయవాలు ఆరుగురు జీవితాల్లో వెలుగులు నింపిన సంఘటన గురువారం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన గాదె మురళీధర్–శోభ దంపతుల కుమారుడు గాదె యుగంధర్(29) దసరా పండుగకు గ్రామానికి వచ్చి ఆదివారం రోజున తన మేనత్త కూమారుడు చందుతో కలిసి ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తున్నక్రమంలో ఉప్పల్ దాటిన తర్వాత రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈఘటనలో యుగంధర్ తీవ్రంగా గాయపడగా ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారన్నారు. నాలుగు రోజులు చికిత్స అందించిన వైద్యులు యుగంధర్ బ్రెయిన్ డెడ్ అయినట్లు బుధవారం ప్రకటించారని తెలిపారు. ఎన్ని రోజులు ఐసియులో పెట్టి చికిత్సలు చేసినా ప్రయోజనం ఉండదని, అన్ని అవయవాలు పనిచేస్తున్నందున అవయవాలు దానం చేయొచ్చని వైద్యులు సూచించారు. దీంతో తనయుడి ఐదు అవయవాలు దానం చేయడానికి తల్లిదండ్రులు అంగీకరించడంతో వైద్యులు వెంటనే యుగంధర్‌కు సంబంధిచిన గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్ర పిండాలు, రెండు కళ్లు వేరుచేసి, వివిధ ఆసుపత్రులల్లో చికిత్సపొందుతూ ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికోసం గ్రీన్ ఛానల్ మార్గంలో తరలించి ఆరుగురు రోగులకు అమర్చారని తెలిపారు. యుగంధర్ బ్రెయిన్‌డెడ్ అయినా ఆరుగురు జీవితాల్లో వెలుగు నింపడం, తల్లిదండ్రులు గాదె మురళీధర్–శోభ దంపతులు కుమారెడి అవయవాలు దానం చేయడంపట్ల ఆదర్శంగా నిలిచారు.

# పొగాకు రహితసమాజం నిర్మించడమే మనధ్యేయం

**- డీఎం అండ్ హెచ్ఓ కె.మల్లికార్జునరావు**

జనగామ టౌన్, అక్టోబరు 9 ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా పొగాకురహిత సమాజం నిర్మించడమే మనధ్యేయంగా కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.మల్లికార్జున్‌రావు సూచించారు. గురువారం జనగామ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.మల్లిఖార్జునరావు జనగామ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని ఎన్‌సీడీ క్లినిక్‌ను సందర్శించి సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పొగాకురహిత యువతా ప్రచారం అవగాహన కార్యక్రమం, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ పొగాకు పదార్థాల వినియోగంవల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రతీఒక్కరూ పొగాకు పదార్థాలకు నోచెప్పి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంను ఉద్దేశించి పలు సూచనలను ఇచ్చారు. జిల్లాలో కనీసం 30 ఐఈసీ ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, పొగాకు వినియోగంవల్ల కలిగే హానికారక ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, జిల్లాలో 400ల పాఠశాలలు/కళాశాలలు, 30గ్రామాలను పొగాకు రహిత గ్రామాలు"గా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపారు. పొగాకు నియంత్రణ చట్టాలఅమలును నిర్ధారించడానికి ప్రతీజిల్లాలో కనీసం 16డ్రైవ్‌లు (ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు) నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కనీసం ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించి పాఠశాల ఉపాధ్యాయులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు వంటివారికి పొగాకు నియంత్రణ చర్యలపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ క్లినిక్ వైద్యాధికారి డాక్టర్ కీర్తన, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ఎన్నికలకోడ్ అమలు పై పర్యవేక్షణ**

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్9

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐఏఎస్ గురువారం అశ్వాపురం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులు, హాజరు పుస్తకాలు, ప్రజా సేవల అమలు విధానాలు, సిబ్బంది హాజరు వంటి అంశాలను సమీక్షి ంచారు. పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలందించాలంటూ అధికారులకు సూచనలు చేశారు. తరువాత ఆయన అశ్వాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల 2025 నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఎంతటి వారైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎ మణిధర్ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనగ లంచరోడ్డుకు మోక్షం ఎప్పుడో,,?

**జాతర సమీపిస్తున్నా పట్టించు కోని అధికారులు**
**బోల్తాపడుతున్న ఇసుకలారీలు,ఇతరవాహనాలు**
**తు తు మంత్రంగా పనులు చేసి వదిలేసి**



మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 9

జలగలంచరోడ్డుకు మోక్షం ఎప్పుడని ప్రయణికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవాల వర్షాలు కురిసి వంతెన భాగం సగానికి కొట్టుకు పోయింది. దానిని పట్టించుకునే నాథుడె కరువైనారనె ఆరోపనలు వస్తున్నాయి. జిల్లాకేంద్రానికి వెళ్లేప్రదాన రోడ్డు, వాహనాల రద్దీబాగా ఉంటుంది. వేగంగా వచ్చేవాహనాలు అదుపుతప్పితె వాగులొ పడవల్సి ఒదె, జిల్లాకలెక్టర్ ,ఇతర ఉన్నాతాదికారులు ఈరోడ్డుమీదనుంచె వెల్లుతుంటారు. మంత్రులు కూడా ఇటువైపునే ప్రయణిస్తున్నారు. ఇదిలా ఉండగా మేడారం మహజాతర సమీపిస్తుంది. వాహనాలు రాకపోకలు బాగా ఉంటాయి. వంతెనకు గలరోడ్డును శాశ్వతంగా ఉండునట్లు చేపిద్దామనె పట్టింపు లేకుండాపోయిందని విమర్శలు వస్తున్నాయి. సంబందిత శాఖ అధికారులు చూసినప్పటికి చీమకుట్టినట్లు కూడలేకపోవడం దురదుష్టకరంగా ఉందంటున్నారు. ఏకాంట్రాక్టర్ కూడ పనులు చేసెందుకు ముందుకు రావడం లేదు. సంబంధిత శాఖ అధికారులు నిధులు లేవంటున్నారని తెలిపారు. గతంలొ తాడ్వాయికి చెందిన ఓ వ్యక్తి ఎనిమిది దపాలుగా అధికారులు చెప్పితె మరమ్మత్తులు చేశారు. అప్పటిడబ్బులే ఇప్పటికి రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటవడ్డీలకు తెచ్చిలక్షలాదిరూపాయలు పనులు చేపిస్తె అధికారులు డబ్బులు లేవనిరి. ప్రభుత్వం ఇంకాబిల్లులు చేయలేదని తెలిపెను, కనీసంఇప్పడైనా ప్రభుత్వం పట్టించుకోని జలగలంచ రోడ్డును శాశ్వత పనులుచేయించాలని కోరుతున్నారు. ఒక వాహనం బోల్తాపడితె ఇరువైపుల కిలోమీటర్ల దాకవాహనాలు నిలిచిపోతున్నాయి. రాత్రిసమయం అయితె అడవిలొ ప్రయణికులు అవస్థలు పడవలసిందె అంటున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసం

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి నాగజ్యోతి**



ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :

బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం"బీసీ డిక్లరేషన్" పేరిట ప్రజలను మోసం చేస్తూ, కపటప్రేమతో బీసీలను వంచిస్తున్నదని ఆరోపించారు.

**42 శాతం రిజర్వేషన్ హామీ !! అమలులో మోసం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా హామీ ఇచ్చింది.అయితే ఆ హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.50!! పరిమితి అడ్డంకి గురించి ముందే తెలుసు, అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు అసాధ్యమైన వాగ్దానం ఇచ్చిందని ఆరోపించారు.రాజ్యాంగ సవరణ చేయకుండానే, లేదా 9వ షెడ్యూల్లో చేర్చకుండానే కేవలం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రంపై నెపం నెడుతుండడం డ్రామా మాత్రమే అని బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు.

**రాష్ట్రపతికి బిల్లు పంపడం – రాజకీయ నాటకం**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం కేవలం నాటకం అని బీఆర్ఎస్ పార్టీ వ్యాఖ్యానించింది.ఈ బిల్లులు సాంకేతికంగా ఆమోదం పొందవని తెలిసీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని ఆరోపణలు వెల్లువెత్తాయి.

**ఆర్డినెన్స్ ఎత్తుగడ – చట్టబద్ధత లేని నయవంచ**

బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయించడం తీవ్ర విమర్శలకు గురైంది.ఈ ఆర్డినెన్స్లు కోర్టుల్లో నిలబడవని తెలిసినా, బీసీలను తప్పుదోవ పట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ నాటకం ఆడుతోందని మండిపడ్డారు.బీసీ సంఘాలు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, ఈ ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు.

**కులగణనపై అపనమ్మకం పారదర్శకత లేకపోవడం...**

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన పై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేశాయి.ఈ సర్వే అసంపూర్తిగా, లోపభూయిష్టంగా ఉందని, ప్రజల ముందు నివేదికను బహిరంగం చేయకపోవడం వల్ల కాంగ్రెస్ నిజమైన ఉద్దేశ్యం సందేహాస్పదంగా ఉందని పేర్కొన్నారు

**రాజకీయ నాటకం – ఓటు బ్యాంకు రాజకీయం**

బీఆర్ఎస్ నేతలు, బీసీ సంఘాలు మరియు ప్రతిపక్షాలు ఒకే స్వరంతో వ్యాఖ్యానిస్తున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలతో నయవంచన చేస్తోంది.ఓటు బ్యాంకు కోసం మాత్రమే రిజర్వేషన్ హామీ ఇచ్చింది.అమలు చేయడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇది."ఇప్పటికైనా బీసీ లందరు కాంగ్రెస్ కుట్రలను, డ్రామాలను అర్థం చేసుకునితమ హక్కుల కోసం నిజమైన పోరాటం ప్రారంభించాలి" అని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో

**"బీసీ ఉద్యమాన్ని" ఉదృతం చేద్దాం**
**బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి**
**బీసీఖీలకు 42శాతం రిజర్వేషన్ జీవో గాలిలో దీపం**
**ఇది బీసీఖీల ఆత్మగౌరవ పోరాటం..!!**
**అచ్చునూరి కిషన్ ముదిరాజ్**




ములుగు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోఖిని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషినల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలకు జీవో ద్వారా కాకుండా చట్టబద్ధత కల్పించాకే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడెందుకు చట్టబద్ధత కల్పించడం లేదు అని ప్రశ్నించారు. బీసీ బిల్లు కు చట్టసభల్లో ఆమోదం తెలిపిన, గవర్నర్ వద్ద పెండింగ్లో ఉండగా జీవో ఎందుకు తెచ్చారని, ఇప్పుడు హైకోర్టు కూడా ఇదే ప్రశ్న అడుగుతుందని పేర్కొన్నారు. ఈ వ్యవహారం అంతా బీహార్ ఎన్నికల్లో గట్టెక్కేందుకు, తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడుతున్న డ్రామ అని అర్థం చేసుకోవచ్చును. బీసీ లకు 42!! శాతం జీవో అనేది గాలిలో దీపమే అని, ఇది ఎన్ని రోజులు నిలకడగా ఉండదని, మహారాష్ట్ర పరిస్థితులే ఇక్కడ నెలకొట్టే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నే పూర్తి బాధ్యత వహించి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, బీసీ సమాజం పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు.

# ములుగు వార్త

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తముగా ఉండాలి

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:





వెంకటాపురం మండల కేంద్రం లో నీ శివాలయం లో షి టీం ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహనా కలిపించారు ప్రస్తుతం నేరలా బారిన పడి చాలా మంది నష్ట పోయారని ములుగు జిల్లా ఏస్ పి శబరిష్ ఆదేశాల మేరకు అవగాహనా కలిపిస్తున్నట్లు షి టీం సభ్యులు తెలిపారు ఫైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కు కాల్ చేయాలని తద్వారా డబ్బులను తిరిగి పొందవచ్చునని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాంటి ఫోన్ కాల్లకు స్పందించకూడదని తెలిపారు.మైనర్లకు పెళ్లిళ్ల చేస్తే 100 కు కాల్ చేసి తెలపాలని. డిజిటల్ అరెస్ట్ గురించి వివరించినారు. మహిళలపై ఇవిటిజింగ్ జరిగితే 181 కాల్ చేసి తెలపాలని పేర్కొన్నారు. షీ టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సమూలాల్. కానిస్టేబుల్ బాలకృష్ణ. మేరాజ్. స్వాతి. పాల్గొన్నారు

## సైడ్ డ్రైనేజీ లేక రోడ్డుపై మురికి నీరు

**నీటి నిల్వలతో ప్రజల ఇబ్బందులు పట్టించుకోని జిపి అధికారులు**

ప్రభాతవార్త ఏ టూర్ నాగారం అక్టోబర్ 9:

ఏటూరునాగారం మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలోని పోచమ్మ గుడికి వెళ్లే ప్రధాన రహదారి పై సైడ్ డ్రైనేజీలు లేక రెండు, మూడు వార్డులకు చెందిన మురికి నీరు సీసీ రోడ్డుపై నిల్వ ఉండడంతో బాటసారులు , ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు ఆ ప్రాంతవాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. రోడ్డుపై నీటి నిలువతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీలో ట్రాక్టర్ లేదనే సాకుతో గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడనే వదిలివేస్తూ, గ్రామంలో సంత జరిగిన మరుసటి రోజు ప్రైవేటు ట్రాక్టర్ కు వెయ్యి రూపాయలు చెల్లించి చెత్తను తరలిస్తూ మమ అంటున్నారని, పారిశుద్ధ్య కార్మికులు నామమాత్రము పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .వెంటనే అధికారులు స్పందించి రోడ్డుకు సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేసి నీటి నిల్వలు లేకుండా చూడాలని, గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# యదేశ్చగా మట్టితరలింపునకు అడ్డుకట్టేది

**దుకాణదారులకు మట్టిపోస్తున్న అక్రమార్కులు**

**చెట్టుపేరుచెప్పి కాయలమ్ము తున్న వైనం**

**జంపన్నవాగు సమీప అడవిలో మట్టితవ్వకాలు**

**పట్టించుకోని అధికారుల వ్యవహారం**

మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 09

మేడారంలో ఇసుకతో కూడుకు న్న మట్టితవ్వకాలు యదేశ్చగా సాగుతున్నాయి, సందట్లో సడేమియా అనేచందంగా మేడారం, రెడ్డిగూడెంకు గ్రామాలకు చెందిన కొందరువ్యక్తులు ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. అధికారులు ఎన్నికల బిజిలో ఉన్నారు ఇదే అదునుగక చేసుకున్న కున్నవ్యక్తులు జంపన్నవాగు అవతల కొత్తురు



కాజువె సమీప చెట్లలో జె సిపిలతో ఇసుక, మట్టిని తవ్వకాలు చేస్తున్నారని ఆరోపనలు వస్తున్నాయి ట్రాక్టర్లలో తరలిస్తు అందరు చూస్తుండగానె దుకాణాల వద్ద కొందరికి ఇండ్లవద్ద పోస్తున్నారు. చాలారోజులుగా ఈవ్యవహారం నడుస్తుంది. పట్టించుకునె వారేకరువయ్యారనె విమర్శలు వస్తున్నాయి చెట్లలో ఉన్నమట్టిని తవ్వడంతో చెట్లునేలకూలుతున్నాయి. పర్యవరణానికి చెట్లురక్షణ అనిచెప్పడం వరకేనా? అనేదిప్రశ్నార్థకంగా మిగిలింది, అంతెకాకుండా ఈ ప్రాంతమంతా గుతలుపడి గుళ్లబారుతుంది కొందరువ్యక్తులు వాల్లస్వార్థం కోసం మట్టితవ్వకాలు చేస్తుసొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు చేసె ఈమట్టి తవ్వకాలకు అధికారులు అడ్డుకట్ట వేయకపోవడం పై సర్వత్రవిమర్శలు వస్తున్నాయి. చెట్టుకూలడంపై తెలిసినప్పటికి అటవీశాఖ అధికారులు పట్టించుకోవలసి ఉంది ఇండ్లలో పెరిగిన చెట్లు, దుకాణాల ముందు ఉన్నచెట్లు ఆటంకం గా ఉన్నాయని తొలగిస్తుంటె అటవీశాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలని హుఖూం జారిచేస్తారు. కాని మట్టితవ్వకాల వద్దనున్న పెద్ద పెద్దచెట్లు నేలకూలు తుంటె ఉలుకూ పలుకు లేకుండా ఉండటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రెవిన్యూ అధికారులు కూడ అడ్డుకట్టవేయలని కోరుతున్నారు.

## ఏటూరునాగారం వార్త

## చెరుపల్లి గౌడ గ్రామ కమిటీ ఎన్నిక

**అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా**

**బొంబోతుల సత్యం, గంట చిట్టిబాబు లు ఎన్నిక**

మంగపేట అక్టోబర్ 09 ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో గౌడకులస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బొంబోతుల సత్యంగౌడ్ ఉపాధ్యక్షుడిగా గాజుల పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గంట చిట్టిబాబు గౌడ్, కార్యదర్శిగా బత్తిని నాగేష్ గౌడ్, కోశాధికారులుగా రామగాని నరేందర్ గౌడ్, లగ్గ త్రివిక్రమ్ గౌడ్ , గౌరవ సలహా దారులుగా గాజుల లక్ష్మయ్య గౌడ్, ముక్కెర నర్సయ్య, బూర శ్రీనివాస్, గంధం వెంకటేశ్వర్లు, ఒరగంటి నాగేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## గంజాయిమొక్క పెంచుతున్న వ్యక్తిపై కేసునమోదు

తరిగొప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన సాకేత్ కమలేష్ (39)అను వ్యక్తి తన ఇంటి ఆవరణలో ఒకపెద్ద గంజాయి మొక్కనాటి పెంచుతున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఎస్ఐ శ్రీదేవి పోలీసు సిబ్బందితో ఇంటిని సోదా చేశారు. ఈసందర్భంగా ఇంటి ఆవరణలో 30ఇంచుల పొడవైన సుమారు 6.5 కేజీల బరువుల గంజాయి మొక్క నాటి ఉండడంతో సాక్షుల సమక్షంలో పంచనామాచేసి గంజాయి మొక్కను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న కమలేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు ఎవరైనా చేస్తే



కఠినచర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ఘనంగా సదాశయ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలు

**నేత, అవయవ, శరీర దాతల కుటుంబాలకు సత్కారం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

అవయవదానం ద్వారా ఇతరులకు కొత్త జీవితం ఇచ్చే దాతలు, వారి కుటుంబాలు స్ఫూర్తిదాయకులని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, శరీర దానం చేసిన కుటుంబాలను ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవతా విలువలను నిలబెట్టే ఈ రకాల సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శప్రాయమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్యులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంను సందర్శించిన జిల్లా వైద్యాధికారిని

గోదావరిఖని, ప్రభాతవార్త:



వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ వాణిశ్రీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులతో మాట్లాడారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సలహాలు, సూచనలు చేశారు. క్రమం తప్పకుండా మందులను తప్పనిసరిగా వాడాలని సూచించారు. అదేవిధంగా వైద్యులు డాక్టర్ రాజమోళి, లక్షి ్మ, మాణికేశ్వర్ రెడ్డిలు వృద్ధులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ్డైరెక్టర్లు గంట సత్తయ్య, మాధవ రెడ్డి, బట్టల వెంకటయ్య గౌడ్, శ్రీనివాస రావు, గంట సుజాత, ఆశ్రమ సలహాదారుడు సీతారామిరెడ్డి తదితరులున్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా గుర్రాల చంద్రశేఖర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పు గోదావరిఖనిలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం, నాగదేవత ఆలయం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. గురువారం ఆలయ ప్రాంగణంలో సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల కాలపరిమితితో నూతన అధ్యక్షులుగా (్చెర్మన్) గుర్రాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా (వైస్ ్చెర్మన్) రావుల స్వరాజ్, కోశాధికారి (ట్రెజరర్)గా బండి రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి సంక్షేమం కొరకు ముదిరాజ్ కులస్తులకు విస్తృతంగా ప్రచారం చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యే విధంగా కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని గౌరవ అధ్యక్షురాలుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సబ్బు మల్లయ్య, అప్పరాజు ప్రభాకర్, ఈర్ల రాజయ్య, నరెడ్ల రాజశేఖర్, జోడు కిష్టయ్య, అనవేన నర్సయ్య, బర్ల మల్లయ్య, బోలవేన సాంబయ్య, బొజ్జ ఉప్పలయ్య, తౌధవేన రాజయ్య, పిట్టల ఇస్తారి, పిట్టల శంకరయ్య, బొల్లి రవికుమార్, శీలం శ్రీనివాస్, ఓదెల రామస్వామి, పిడుగు కృష్ణ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్, గైక్వాడి రజనీకాంత్, తూడి రాజయ్య, పిట్టల అంజయ్య, బొల్లి లక్షీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన విద్యాసంస్థల అధినేత మునిందర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ విద్యా సంస్థల అధినేత ఎర్రంశెట్టి మునిందర్ బిజెపి లో చేరారు. పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్ సాన్వి డిఫెన్స్ అకాడమీ అధినేత మునిందర్ కు జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. బిజెపి పార్టీ నిష్ణాతులైన కార్యకర్తలు కలిగిన పార్టీ అని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని భారతదేశం కోరుకుంటుందని రానున్న రోజుల లో పార్టీ ప్రతిష్టకు సీనియర్ నాయకుల నాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ రావు, సురేష్ రెడ్డి, అశోక్ రావు, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామని రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలి

**జయరాం రెడ్డి.**

మంగపేట అక్టోబర్9, ప్రభాత వార్త.



శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు,శుక్రవారం మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయనున్న ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది కావున మంగపేట మండలం లోని జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాల్సింది గా ఆయన కోరారు.

## అదుపుతప్పి పొలాల్లోకి దుసుకెళ్లిన కారు

వెంకటాపురం ప్రభాత వార్త,

వెంకటాపురం మండలంలో ధ్వంసమైన రహదారులతో ప్రయాణికులు నిత్యం నరకయాత్రన పడుతున్నారు.వెంకటాపురం మండల సమీపంలో కారు అదుపు తప్పి వరి పొలంలోకి దూసుకు పోయింది.ప్రధాన రహదారిపై ఇసుక లారీల రద్దీ పెరిగి రహదారి అంతా గుంతలు ఏర్పడటంతో రహదారి వెంట ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి.అదుపు తప్పిన కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడుఈ ఘటన గురువారం సుమారు ఉదయం 11: 30 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది.సమాచారం అందుకున్న స్థానిక గ్రామస్తులు జెసిబి సహాయంతో కారు ను బయటికి తీశారు



# వయో వృద్ధులకు వైద్య శిబిరం

ప్రభాతవార్త సుబేదారి:

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డ్రీ. కే. పట్టాభి రామారావు గారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అద్వర్యం లో మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల సహకారం తో సహృదయ వృధాశ్రమం లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో వృద్ధులకు జనరల్ ఫ్యసిషన్, ఈ.సి.జి (గుండె యొక్క విద్యుత్ సంకేతాలను రికార్డ్ చేసే పరీక్ష) మరియు నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి, శ్రీమతి క్షమా దేష్పాండే గారు, సి.హెచ్. శ్రావణ స్వాతి జూనియర్ సివిల్ జెడ్జి, మొహమ్మద్ ఫర్హానా అహ్మద్ జూనియర్ సివిల్ జెడ్జి, చెన్ను లీల నాగ సుష్మిత జూనియర్ సివిల్ జెడ్జి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డ్రీ ఏ అప్పయ్య గారు, జిల్లా




సంక్షేశం అధికారి శ్రీమతి జె జయంతి గారు, డ్రీ మొహమ్మద్ అజిత్ జనరల్ ఫ్యసిషన్, డ్రీ అరుణకుమారి నేత్ర వైద్యులు, డ్రీ సృజన క్యాంపు ఇన్ ఛార్జ్, డ్రీ రవీందర్ రెడ్డి ఆప్టోమెట్రిక్ అధికారి మరియు ఈ.సి.జి. టెక్నీషియన్ విజయ్ కాంత్, అశోక్ రెడ్డి జిల్లా మాస్ మీడియా అధికారి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వైష్ణవి

ప్రభాత వార్తా సుబేదారి:

మహబూబాబాద్ లో శనివారం నుంచి జరిగే అండర్ 19 జూనియర్



కళాశాలలో రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ఏబీవీ జూనియర్ కాలేజ్ లో సిఈసి మొదటి సంవత్సరంలో చదువుతున్న వైష్ణవి సెలెక్ట్ అయ్యింది. కళాశాల సెక్రటరీ డాక్టర్ చందా విజయ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ విజేందర్ రెడ్డి, వైష్ణవిని సన్మానిస్తూ ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయలు అందజేశారు. కళాశాల స్టాఫ్ అనిత,సంజీవ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు,శ్రీధర్, శ్రీనివాస్, చండీశ్వర్ ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి విద్యార్థిని అభినందించారు .

# 42 శాతం బిసి రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే సబబు కాదు

**బహుజన సమాజాన్ని అణిచివేసేందుకు అగ్రవర్ణ ఆదిపత్యాల కుట్రలు 10 శాతం ఈడబ్లుయస్ రిజర్వేషన్ కోటాతో 60 శాతం సుప్రీంకోర్టు సీలింగ్ దాట లేదా సమాజం లో 56 శాతం బిసి లు ఉండి 42 శాతం రిజర్వేషన్ల పై ఎందుకు ఈ కుట్రలు ఎక్కడికక్కడ నేడు, రేపు ,నిరసనలకు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు**

*అక్టోబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సమాజం లో 56 శాతం ఉన్న బిసిలను అన్ని రంగాల్లో అణిచివేత కు గురి చేస్తూ విద్య, వైద్య, ఉద్యోగం, ఉపాధి రంగాలతో పాటు, రాజకీయ రంగం లో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా, రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు సాగుతున్న కుట్రలో భాగమే అనేక పోరాటాల ఫలితంగా 42 శాతం బిసి లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కు జివో 9 ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన అది నిలబడదు, రాజకీయ పునరేకీకరణ ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిసిన కాలయాపన చేస్తూ అట్టి రిజర్వేషన్ పై హైకోర్టులో స్టె రావడానికి కారణం పాలక కాంగ్రెస్ తో పాటు ఈ దోపిడీ అగ్రవర్ణ ఆధిపత్య పార్టీ లందరి పాత్ర ఉందని ఇది బహుజన సమాజం యొక్క ఆత్మగౌరవం పై సాగుతున్న దాడి అని యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ఉన్నది. ఈ బిసి రిజర్వేషన్ 42 శాతం రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో చేర్చితనె రక్షణ ఉంటుంది అని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలకవర్గ పార్టీలు చీమ కుట్టినట్లు గా లేకుండా వ్యవ హారించాయని, ఈ కుట్రల ఫలితమే హై కోర్టు స్టే అని యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. యంసిపిఐ ( యు) శ్రేణులు ఎక్కడిక్కడ కలిసి వచ్చే బహుజన శ్రామిక వర్గం తో కలిసి అక్టోబర్ 10 , 11 తేదీలలో నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# సుప్రీం కోర్ట్ దళిత సిజెఐ గావాయ్ పై జరిగిన దాడిని ఖండించిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు

*ధర్మసాగర్ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బొడ్డు దయాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతు ఈ రాష్ట్రంలో ఈ దేశంలో దళితుల పై అనేక రకాలుగా దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యచారాలు జరుగుతున్నాయని కాని ప్రభుత్వాలు పాలకులు మాత్రం చూసి చూడనట్లుగ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారిస్తున్నారనీ అందుకు నిదర్శనమే మొన్నటికి మొన్న ఇద్దరి దళితుల పై జరిగిన దాడులు అన్నారు.సుప్రీం కోర్టు దళిత చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా గవాయ్ పై చెప్పుతో దాడి తెలంగాణ రాష్ట్రంలో దళిత మంత్రి అడ్లురి లక్ష్మణ్ గార్ల పై మాటల దాడి జరిగిందని కావున నిత్యం భారత దేశంలో ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయనీ పైకి మాత్రం దళితులకు అన్నీ ఉన్నాయంటున్నారు కాని దాడులు మాత్రం తప్పడం లేదనీ కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులు జరగకుండా బలమైన చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్



మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎండి శంషుద్దీన్ ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు సింగాపురం పవన్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు గొల్లపల్లి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు బొక్క ప్రేమ్ నక్క ప్రవీణ్ గబ్బెట సిద్దు గంగారపు ప్రదీప్ టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో అద్భుతం - మానవ రూపంలో తియ్యదుంపలు

*.హసన్ పర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త.*



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామంలో ఒక విశేషం చోటుచేసుకుంది. రైతు పొలంలో పండిన తియ్యదుంపలు (చిలకడదుంపలు) మానవ రూపాన్ని పోలి ఉండటం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది గ్రామస్తులు ఆసక్తిగా వీటిని చూడటానికి తరలివస్తున్నారు. కొందరు ఇవి సహజ ప్రకృతి అద్భుతమని భావిస్తే, మరికొందరు దీన్ని దేవుని సంకేతంగా భావిస్తున్నారు. రైతు కుటుంబం కూడా ఇంతకు ముందెన్నడూ ఇలాంటివి తమ పొలంలో పండలేదని చెబుతోంది. తియ్యదుంపలు మానవ ముఖం, చేతులు, కాళ్ల ఆకృతుల్లా కనిపించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హసన్ పర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ 55వ డివిజన్ బ్యాంక్ కాలనీ అధ్యక్షుడు పోరిక శ్యామ్ రుక్మిణి కుమారుడు సందీప్ ఆశ ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, గడ్డం అరుణ్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, సుమంత్ యాదవ్, అఖిల్ పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త.*



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ 55వ డివిజన్ బ్యాంక్ కాలనీ అధ్య క్షుడు పోరిక శ్యామ్ రుక్మిణి కుమారుడు సందీప్ ఆశ ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియో జకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, గడ్డం అరుణ్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, సుమంత్ యాదవ్, అఖిల్ పాల్గొన్నారు

# ఈ నెల 12 ఆదివారం రోజు 5 సం లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్ప

*అక్టోబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ గారి సూచనలకు అనుగుణంగా ఈ నెల 12 ఆదివారం రోజు అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రుల బాధ్యత తీసుకొని పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి.. పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఒక ప్రకటనలో ప్రకటనలో తెలిపారు. బారతదేశం లో గత 14 సంవత్సరంల నుండి పోలియో కేసు నమోదు కానప్పటికీ రాష్ట్రంలోని పట్టణ జనాభా అధికంగా ఉన్న హనుమకొండ జిల్లాతో పాటు మొత్తం ఐదు జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని , 12న జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301 ) పిల్లలకు పోలి యో చుక్కలు వేసేందుకు (472 ) బూతులు ( 17)బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లాంటిట్రాన్సిట్ పాయింట్లు మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ కార్యక్రమాన్ని పర్యవేక్షి స్తున్నారని , జిల్లాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం జూమ్ ద్వారా వైద్యాధికారులు,సూపర్వైజర్స్ తో డీఎంహెచో,డీఐఓ సమావేశం నిర్వహించారు.

### మేడారం కేంద్రంగా

# ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ సమావేశం

**లంబాడా లు వలస గిరిజేనతరులే**
**అని ఆదివాసి జాక్ పునరుద్ధాటన**
**లంబాడా లను ఎస్టీ హోదా రద్దు పై**
**రాజకీయ పార్టీలు వైఖరీ**
**తెలపాలని జాక్ డిమాండ్**
**స్థానిక సంస్థల రిజర్వేషన్స్ ఆదిమ**
**తెగలకే కేటాయించాలి**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

లంబాడా సమస్య అనేది ఆదిమతెగలను పట్టి పీడిస్తున్న ఒక మహమ్మారి అని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆరోపించింది. లంబాడీల ను ఎస్టీ హోదా నుండి తొలిగించాలనే అనే డిమాండ్ పైన మేడారం ఆదివాసి వన దేవతల సమక్షం లో సమీక్షా సమావేశం జాక్ చైర్మన్ పూనెం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్రం లోని 57 ఆదివాసి సంఘాలు పాల్గొన్నాయి. నాగరిక జీవితాలను గడుపుతూ ఆర్థిక పరిపుష్టి కలిగి, సామాజిక, రాజకీయ చైతన్యం కలిగిన వలస లంబాడాలు 50 ఏళ్లుగా ఆదిమ తెగలను అభివృద్ధికి దూరం చేస్తున్నారని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాసరావు అన్నారు. లంబాడీలను ఎస్టీ హోదా నుండి తొలిగించే విషయం లో రాజకీయ పార్టీలు తమ స్పష్టమైన వైఖరి తెలపాలని ఆదివాసి జాక్ డిమాండ్ చేసింది. ఈ దేశ మూలవాసుల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వైపు నిరక్ష్యంగా వ్యవహరిస్తూ మరో వైపు నిరంకుశంగా ప్రవర్తిస్తూ ఉన్నారని అన్నారు. ఎటువంటి కమిషన్ వేయకుండా అసెంబ్లీ ,పార్లమెంట్ , టీ ఎ సి తీర్మానాలు లేకుండా లంబాడాలు ఎస్టీలు ఎలా అవుతారని జాక్ చైర్మన్ పూనెం శ్రీనివాసరావు ప్రశ్నించారు. 342 ఆర్టికల్ సవరణ జరగలేదన్నారు. నాగరికులు అయిన బంజారాలు ఆటవికులు అయిన ఆదిమ తెగలను విద్యా ఉద్యోగాల్లో దోచుకుంటున్నారని విమర్శించారు. పాలకులకు ఆదివాసుల ఓట్లు తప్ప పాట్లు పట్టవా అని జాక్ చైర్మన్ నిలదీశారు. లక్షల జనాభా ఉన్న వలస లంబాడాల వైపు పాలకులు నిలబడితే రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. షెడ్యూల్డ్ ఏరియా లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వలస గిరిజనేతరులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం పట్ల ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ప్రభుత్వం పై మండి పడింది. స్వయం పాలనా,స్వయం నిర్ణయ అధికారం కలిగిన ఆదిమ తెగల రాజకీయ ప్రాతినిధ్యం దెబ్బతినేలా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని అన్నారు. ఆదిమ తెగల స్థానిక స్వపరిపాలన అధికారాన్ని ప్రభుత్వం కాల రాయడం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. లంబాడీల ను ఎస్టీ హోదా తొలగించాలని , షెడ్యూల్ ఏరియా లో స్థానిక రిజర్వేషన్లు వందశాతం ఆదిమ తెగలకు కేటాయించక పోతే స్థానిక సంస్థల ఎన్నికలను షెడ్యూల్డ్ ఏరియా లో బహిష్కరిస్తామని ఆదివాసి సంఘాలు హెచ్చరించాయి. ప్రజా అభీష్టం మేరకు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని వట్టం ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కో కన్వీనర్ లు ఊకె రవి, కోర్సా నరసింహమూర్తి, పూనెం రామచందర్ రావు , వాసం రామకృష్ణ, సోయం కన్నరాజు, చింత సర్వేశ్, దారబోయిన్ రమేష్, మడి సాయిబాబా, వాసం నాగరాజు, సిద్దబోయిన సర్వేశ్వరరావు, చిరంజీవి, దనసరి రాజేష్, కోర్స నరేష్ సురేష్ ,సురేందర్,కబ్బక శ్రవణ్,చింత కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

## కేయూ డిగ్రీ మొదటి సంవత్సరం ఫీజు తగ్గించాలని విద్యార్థుల ధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం అదిలాబాద్ జిల్లాలలో చదువుతున్నటువంటి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు పెంచిన మొదటి సెమిస్టర్ ఫీజులు తగ్గించాలని డి.ఎస్.ఏ, పిడిఎస్యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం రిజిస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, డి ఎస్ ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ ఇటీవల కాకతీయ యూనివర్సిటీ విడుదలచేసిన మొదటి సెమిస్టర్ ఫీజు ప్రకటనలో భారీగా మార్పులు జరిగాయని, విద్యార్థుల తల్లిదండ్రులు రైతు కూలీలని అధిక ఫీజులు వారు కట్టలేరు అని, ఈఫీజు పెంపు మీకుతగదని ఇంతకు ముందుకు రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో రూ.80లు ఇప్పుడు ఏకంగా ఉన్న ఫీజుని రూ.1200 లకు పెంచడం సిగ్గుచేటు అని,వివిధ రకాల పేర్లతో మొత్తం ఫీజు విద్యార్థులు కట్టవలసింది రూ.1340లు అయితే రూ.3250లు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు వెంటనే పెంచిన ఫీజులు మొత్తము తగ్గించాలని డిమాండ్ చేశారు లేనియెడల వేలాది మంది విద్యార్థులతో యూనివర్సిటీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అంకిత,పావని డి.ఎస్.ఎ జిల్లా నాయకులు సంజయ్, శశిధర్ డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.




## సెల్ట్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్.. కమ్యూనికేషన్ స్కిల్స్‌కోర్సు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) ఆధ్వర్యంలో 40 రోజుల "స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్" కోర్సు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు, ఆసక్తి ఉన్న విశ్వవిద్యాలయ విద్యార్థులు కోర్సుకు నమోదు కోసం రూ.200, బోధనేతర సిబ్బంది, ఇతర విద్యార్థులు, గృహిణీలు ఇతర ఆసక్తి కలిగిన వ్యక్తులు రూ.1500 ఫీజుతో ప్రిన్సిపాల్ నాన్ యూనివర్సిటీ ఫండ్‌లో ఈనెల 13వ తేదీ లోపు చెల్లించి, ఆన్లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించాలని కోరుతూ విశ్వవిద్యాలయ సెల్ట్ డాక్టర్ ఆర్.మేఘనారావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఫోక్సోచట్టంపై అవగాహన కలిగి ఉండాలి


### -సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్

**తరిగొప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త :**



విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం జిల్లా న్యాయసేవ అధికారసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులపాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు. విద్యార్థులు చట్టంపై అవగాహన కలిగిఉంటే నేరాలు జరగకుండా నివారించవచ్చన్నారు. ఎలాంటి సమయాల్లోనైనా పిల్లలపట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన కాల్ 1098ఉపయోగించినచో న్యాయం జరుగుతుందని, నేరస్తులపై చట్టప్రకారం కఠినచర్యలు ఉంటాయని తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన దయల్ 100, 1930 తదితర హక్కులచట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి, ఎంఈఓ జానకి, భవితసెంటర్ అడ్వకేట్ దయామని, సుధారాణి, పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త



## నిలిపివేయబడ్డ స్థానిక సంస్థల ఎన్నికలు!

**గీసుకొండ. ప్రభాతవార్త (అక్టోబర్ 9)**




నాలుగు వారాలపాటు వాయిదా. రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీవో 9పై స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పై కూడానాలుగు వారాలపాటు వాయిదా వేసే విధంగా స్టే ఇచ్చింది. అయితే రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. తదుపరి విచారణలో భాగంగా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత దీనిపై హైకోర్టు తుది నిర్ణయం తీసుకోనుంది.

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన శిక్ష

**ములుగు జిల్లాలో పోక్సో కేసులో**
**నిందితునికి జీవిత ఖైదు, 20 సం.లు కారాగార శిక్ష,**
**బాధితురాలికి 10 లక్షల పరిహారం**
**నిందితునికి శిక్ష పడే విధంగా కృషి చేసిన దర్యాప్తు**
**అధికారులు సంకీర్త్, ఐపిఎస్,శివం ఉపాధ్యాయ, ఐపిఎస్**
**దర్యాప్తు అధికారులను, కోర్టు అధికారులను, సిబ్బందిని**
**అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ఏటూరునాగారం కి చెందిన పోక్సో కేసులో ములుగు జిల్లా కోర్టులో నిందితుడు మంతెన రామయ్య(43సం),ముళ్లకట్ట గ్రామం ఏటూరు నాగారం మండలం నేరము నిరూపణ జరిగి నిందితునికి జీవిత ఖైదు,20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 12వేల రూపాయలు జరిమానా గురువారం విధించడం జరిగింది. ఈ విషయాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా బాధితురాలికి 10 లక్షల నష్టపరిహారం అందించాలని తీర్పు వచ్చిందని తెలియచేశారు.ఫై కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి సంకీర్త్ ఐపీఎస్ ను, కేసు ట్రయల్ ను సమర్థవంతంగా నడిపించిన అడిషనల్ ఎస్పీ శివ ఉపాధ్యాయ ఐపీఎస్ ని ఇతర పోలీస్ అధికారులను, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



# ఉపఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ గెలుపు ఖాయం..!

**- అధికారంకోసం రాజకీయాలు చేసే నీచసంస్కృతి నాకులేదు**

**- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య**




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైందని.. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ గెలుపు ఖాయమని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య ధీమా వ్యక్తంచేశారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ పొన్నాల అంటే అంత ఆశామాషీకాదని, టైం వచ్చినప్పుడు ప్రజలసమస్యలకోసం ముందుంటాను తప్పా అధికారం కోసం రాజకీయాలు చేసే నీచ సంస్కృతి నాకులేదన్నారు. సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలకు సమాధానం ఇస్తూ తాను పార్టీ మారినప్పుడు అడ్డుకున్నవారు లేరని, మాట్లాడిన వారులేరని, తాను అధికారంకోసం రాజకీయాలు చేయనని, మార్పుకోసమే బీఆర్ఎస్‌పార్టీని, కేసీఆర్‌ను నమ్మి వచ్చానని ఆయన స్పష్టంచేశారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సతీమణి సునీతను పార్టీ అభ్యర్థిగా బరిలోకి దింపారని, పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే తమ అభ్యర్థిని గెలిపిస్తుందని పొన్నాల లక్ష్మయ్య ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, పార్టీ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, పార్టీ నాయకులు బండ యాదగిరిరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, పసుల ఏబేలు, మజీద్, రఘుఠాకూర్ పాల్గొన్నారు.




## పాఠశాలకు మౌళికవసతుల కల్పన

బచ్చన్నపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త :



మహబూబాబాద్ జిల్లాకు చెందిన ముక్తవరం కరంచంద్ ముక్తి తన అమ్మమ్మ గ్రామం అయినా బచ్చన్నపేట మండలం పోచన్నపేట పాఠశాలలో రూ.450లక్షలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.హరిశంకర్ ఆధ్వర్యంలో పాఠశాలలో మౌళిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండలవిద్యాశాఖ అధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తన అమ్మమ్మ ఊరుపై ఉన్నటువంటి మమకారంతో పాఠశాలకు మౌళికవసతులు కల్పించినందుకు కరంచంద్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బాలమణి కరంచంద్, కుటుంబ సభ్యులు వసుమతి, ఎం.ఛత్రపతి శివాజీ, ఝూన్సీ, హైందవి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఝూన్సీలక్ష్మీబాయి, రత్నదేవి, సంధ్యారాణి, శ్రీరాంగిరీష్, ఎ.ఎన్ బాలారెడ్డి, యాదగిరి, అంజయ్య, రాజేందర్‌రెడ్డి, రమాదేవి, కరుణాకర్, శిరీష, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం

**- నేడు ప్రపంచ మానసిక ఆరోగ్యదినోత్సవం**

కొడకండ్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త :



ఈనెల 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మన ఆలోచనలు, ఆచరణలు అన్నీ మెదడుపైనే ఆధారపడి ఉంటాయని, మన కర్తవ్యాలను నెరవేర్చుకుంటూ, లక్ష్యాలను చేరి, ఆనందంగా జీవించేందుకు ఇతర శారీరక అవయవాలతోబాటు మానసిక ఆరోగ్యం సంతృప్తికరంగా వుండేలా చూసుకోవాలని, ఆ అవగాహన ఏర్పర్చుకోడానికి, అప్రమత్తంగా ఉండటానికి అవసరమైన ప్రణాళికలు రచించుకోడానికి, జాగ్రత్తలేమిటో తెలుసుకుని పాటించడానికి ఉద్దేశించినదే ఈ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అని జనరల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ పోగు అశోక్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి, ప్రజలను చైతన్యపరచడానికి, మానసిక రుగ్మతలకు సంబంధించిన వివక్షను తగ్గించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ప్రతీ ఒక్కరూ తగుమోతాదులో పౌష్టికాహారం, రోజులో కనీసం గంటసేపు వ్యాయామం, శక్తికి మించిన అలసట, దుర్భరమైన నొప్పిలేకుండా చూసుకోవడం, రిలాక్సేషన్ ఎక్సర్‌సైజులు, తీవ్ర ఉద్రేకాలకు లోనుకాకుండా, కుంగిపోకుండా వుండాలని, లోకంలో పరిష్కారంలేని సమస్యంటూ గుర్తించి, ప్రయత్నిస్తే ఆందోళనే వుండదని, ఈపాటి జాగ్రత్తలు పాటించినట్లయితే మానసిక రుగ్మతలు దరిచేరవని హామీ ఇస్తున్నారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం

బచ్చన్నపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త :

సర్వేంద్రియానం నయనం ప్రధానం అని ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రపంచ కంటి చూపు దినోత్సవం సందర్భంగా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యఆరోగ్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం" అంటే అన్ని ఇంద్రియాలలోనూ కళ్ళు అత్యంత ముఖ్యమైనవని, మానవ శరీరంలోని జ్ఞానేంద్రియాలలో కళ్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని, సౌందర్యాన్ని, ప్రపంచాన్ని చూసేందుకు వాటిని కాపాడుకోవడం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫ్తాల్మిక్ సివిల్ సర్జన్ డాక్టర్ అరుణ, డాక్టర్ దీప్తి, డాక్టర్ రాములు, డాక్టర్ సిద్ది సుదర్శన్‌రెడ్డి ,హెడ్ నర్స్ అనిత, జ్యోతి, పిహెచ్ఎన్ అనామిక, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతీ గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేయాలి

రఘునాథపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త :



అవినీతి రహిత పాలన, పార్టీలకతీతంగా పేదప్రజలకు పథకాలను అందించే ఏకైకపార్టీ బిజెపి అని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలో బిజెపి మండలప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పెరుమాండ్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల జాబితా ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలు, కేంద్రంలోని నరేంద్రమోదీ సారథ్యంలో అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కావటి ముత్యాలు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, మండలప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్, సీనియర్ నాయకులు, మరకాల వెంకటరెడ్డి, కల్పగురి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, వల్లపు తిరుమల ప్రసాద్, మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, లెక్కల దామోదర్‌రెడ్డి, కొమురవెల్లి చందర్‌నాయక్, రామచంద్రం, హుస్సేన్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బీజేపీ-బీఆర్ఎస్

బచ్చన్నపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త :



బీసీలకు 42శాతం రిజర్వేషన్లను బిజెపి -బిఆర్ఎస్ పార్టీలు అడ్డుకుంటున్నాయని కాంగ్రెస్‌పార్టీ సినియర్ నాయకుడు, మండల బిసినాయకుడు జంగిటి విధ్యానాథ్ ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్లపై హైకోర్టుస్టే విధించడం దురదృష్టకరం అని, హైకోర్టుతీర్పుతో నిరాశ చెందామని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందన్నారు. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసిరాకపోయినా సీఎం ఒంటరి పోరాటం చేశారని తెలిపారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పద్ధతిప్రకారం రిజర్వేషన్లు కల్పించామన్నారు. కులగణన చేయడంతోపాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాం అన్నారు. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయిందన్నారు. అయినా మేం నిరాశ చెందం అని, పోరాటం కొనసాగుతుందన్నారు. మా ప్రభుత్వం న్యాయపోరాటాన్ని కొనసాగిస్తుందని, తప్పకుండా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించి పెడతామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికైనా బీసీల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పని సరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం అని తెలిపారు.

## ఘనంగా పోషణ వారోత్సవాలు

జనగామ టౌన్, అక్టోబరు 9 ప్రభాతవార్త :



పోషణ వారోత్సవాలలో భాగంగా జనగామ మండలం చిటకోడూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ - పోషకాహారం మన ఆరోగ్యానికి మూలంఅని, చిన్నారులనుంచి పెద్దలవరకు ప్రతీరోజూ సమతులఆహారం తీసుకోవడం అత్యంత అవసరం అన్నారు. చిన్నపిల్లలతో సహ గర్భిణీస్త్రీలు, బాలింతలు పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలువంటి ఆహారపదార్థాలను తప్పక తీసుకోవాలిని, అదేవిధంగా పిల్లల ఎదుగుదలకోసం సరైన పోషకాహారం అందించాలన్నారు. ఆరోగ్యకరమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజంకోసం పోషణపక్షం వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీటకోడూరు అంగన్వాడీ సెంటర్-1 ఉపాధ్యాయురాలు చేవూరి లలిత, గర్భిణీస్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి మహిళ ఆత్మహత్య

నర్మెట, అక్టోబరు 9 ప్రభాతవార్త :

క్షణికావేశంలో ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నర్మెట మండలంలోని గండిరామవరం గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ముక్కెర లావణ్య (32) భర్త సంపత్, అత్త కోడలు మధ్య చిన్నచిన్న గొడవలు కాగా, మనస్పర్థానికి గురైన లావణ్య క్షణికావేశంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన లావణ్యను ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో తరిగొప్పుల మండలంలోని రైతు వేదిక దగ్గర మరణించింది. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతిరాలికి భర్త సంపత్, ఇద్దరు కుమారులు లోకేష్, రాకేష్ ఉన్నారు.

భవన నిర్మాణ కార్మిక

# సంక్షేమ బోర్డు పథకాలను ప్రభుత్వమే అందించాలి

**-ఐఎఫ్‌టియు జిల్లా**

**కోశాధికారి గొర్రె ప్రదీప్**

నల్లబెల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలన ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరికాదని ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలను అమలు పరుచాలని ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నారక్క పేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధిని కల్పించేది భవన నిర్మాణ రంగం మాత్రమే అని ఉపాధిని కల్పించే దానిలో ఇది రెండవ స్థానాన్ని కలిగి ఉన్నదని రెండు దశాబ్దాల కాలంలో అభివృద్ధి దశలో ఈ రంగం దూసుకెళుతున్నదని నిర్మాణ రంగంలో ప్రమాదకరంగా పనులు ఉండడంతో కార్మికుల




జీవితాలకు భద్రత లేకపోవడంతో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో వారి కుటుంబాలు దీనస్థితికి నెట్టబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో అడ్డాల వద్ద తాత్కాలిక పర్మినెంట్ సెంటర్స్ నివాసానికి విశ్రాంతికి ఏర్పాట్లు లేవన్నారు. మంచినీరు స్నానాల గాజులు టాయిలెట్స్ విద్యుత్ సౌకర్యం ప్రథమ చికిత్స సదుపాయాలు లేవన్నారు. రెండు వందల కంటే ఆపైన కార్మికులు పనిచేసే స్థలాలలో అడ్డాల వద్ద అంబులెన్స్ క్యాంటీన్, చిన్నపిల్లలకు శిశు కేంద్రాలు బరువు పనులు ప్రమాద పనులు చేయు సందర్భాలలో రక్షణ పరికరాలు కార్మికులకు అందించాలన్నారు. పాలకుల మోసపూరిత విధానాలను అర్థం చేసుకొని సమరశీల పోరాటాలు చేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో జరిగే ఆందోళన కార్యక్రమాలలో కార్మిక వర్గం విస్తృతంగా పాల్గొనాలని తమ హక్కుల పై నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెరుగు మల్లయ్య, చెన్నమల మొగిలి, పెసరి కుమారస్వామి, కోడూరి రాజు, కుసుంబా రాజేందర్, కావటి శ్రీను, కృష్ణంరాజు, కొమ్మాలు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాద రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టాలి

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కేంద్రంలో,రాష్ట్రంలో మనువాద రాజకీయ పార్టీల ఎత్తుగడల్ని మోసాలను తిప్పికొడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బహుజన్ రాజ్యాధికార పార్టీ (బి ఆర్ పి )తెలంగాణ రాష్ట్ర కమిటీ బృందం గురువారం హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు లేఖ అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బుర్రి సాగర్,అంకేశ్వరపు రమేష్, పురెల్లా రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల రవి ముదిరాజ్, పీసరి రజిత, రాష్ట్ర కార్యదర్శులు శ్రీరాముల పైడి, తనుగుల శ్రీకాంత్, ఎండి సాహిదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ బహుజన వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమ లక్ష ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆ పార్టీతో కలిసి పని చేయాలని మా పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా బహుజన వర్గాల ప్రజలను సాంఘిక,ఆర్థిక, రాజకీయ దోపిడికి గురిచేసి ప్రజలకు చెందవలసిన లక్షలాది రూపాయల సంక్షేమ నిధులను దారి మళ్లించి గత ప్రభుత్వ నాయకుల సొంత ప్రయోజనాలకు వాడుకున్నారు తప్ప నిజంగా వారు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని వర్గాల ప్రజలకు ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వము వాటిని అమలు చేస్తూ ఆ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించాలనే ఉద్దేశంతో పనిచేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి నిజమైన ప్రజలకు అందాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆ పార్టీ అభ్యర్థులకు గెలుపు కొరకు గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో తాటి చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామంలో తాటి చెట్లు నరికిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో సంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మాదారం గ్రామంలో గత 40 సంవత్సరాల నుండి కల్లు వృత్తిపై జీవనాధారం కొనసాగించే వందల కుటుంబాలు ఆ గ్రామంలో గీత కార్మికులు ఉన్నారన్నారు.మాదారం గ్రామంలో ఒక పెద్ద మనిషి పంట పొలాన్ని కొనుగోలు చేసి గత సంవత్సరం కొన్ని తాటి చెట్లను తీసివేయగా గీత కార్మికులు వెళ్లి నిరసన వ్యక్తం చేయగా ఆరోజు ఆపేశారన్నారు. ఈ నెల 8న మరలా



వందల తాటి చెట్లను జె.సి.బి లతో కూల్చివేయడం మొదలుపెట్టారన్నారు.గీత కార్మికులకు విషయం తెలిసి అడ్డుకోగా చెట్లను కూల్చడానికి సిద్ధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. చెట్లను నరికి గీత కార్మికులు పొట్ట కొట్టొద్దని వేడుకున్నా ఆపలేదన్నారుజీవనాధారం మొత్తం కళ్ళు వృత్తిపై ఆధారపడి ఉంటున్న గీత కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆబకారిశాఖ అధికారులు స్పందించి గీత కార్మికులకు తగిన న్యాయం చేయాలని, లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్,సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్,కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,మొగలగానిసురేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జునూరి నరేష్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,గిరగాని కిరణ్ గౌడ్,రమేష్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## ఎమ్మెల్యేను పరామర్శించిన పీసీసీ సభ్యులు

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ చిత్రపటానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , పెండెం రామానంద్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, నాడేం నాగేశ్వర్లు, నాడేం ప్రదీప్ కన్నా, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా, నర్సంపేట పట్టణ శివారు మాదన్నపేట గ్రామానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు గొట్టిముక్కల యోచనసరస్వతిల కూతురు వెన్నెల వర్షిణి 400 పై మార్కులు సాధించి వరంగల్ పట్టణంలోని కొలంబో కళాశాలలో ప్రవేశం పొందింది. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెన్నెల వర్షిణి అండ్ కుటుంబ సభ్యులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వెన్నెల వర్షిణి పేదరికంలో పుట్టి చిన్న నాటి నుండే చదువులో రాణించేదని, తండ్రి వారసత్వం పుణికిపుచ్చుకుని సేవా కార్యక్రమాలు చేపట్టాలని,పేద వారికి సేవ చేయాలని అన్నారు. అనంతరం ఎంబీబీఎస్ విద్యార్థిని వెన్నెల వర్షిణి మాట్లాడుతూ మా తల్లితండ్రుల ఋణం వెలకట్టలేనిదని వారికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పొన్నం రాజు,నీరటి రాజు,పెండ్యాల కృష్ణ,దండు రాజేందర్, ఎదురబోయిన సంతోష్, దండు రమేష్,మొగులోజు బ్రహ్మాచారి లతో పాటు వెన్నెల వర్షిణి తల్లి తండ్రులు గొట్టిముక్కల యోచన, సరస్వతి లు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన గ్రామ కమిటి ఎన్నిక

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



బీసీ సంక్షేమ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నమ్మె రాజును కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా కరెడ్లపల్లి అరవింద్, మురహరి రాంబాబు, పాలడుగుల రాజేందర్, మోటం రాజు, కార్యదర్శులుగా రవి, పొన్నం రాంబాబు, ఎద్దు రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్, మండల అధ్యక్షుడు పొన్నాల మైపాల్, ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

జయశంకర్ వార్త

# వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఖాసింపల్లి 12 మరియు 13వ వార్డు లలో ఇంటి ఇంటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు లను పంచిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన 6 గ్యారంటీ లు 420 హామీల అమలు చేయాలనీ పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ యాదవ్ డిమాండ్ చేసారు.కాంగ్రెస్ బాకీ కార్డ్స్ పంపిణీ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ ఎలక్షన్ హామీల తో భాగంగా అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీ లను ఏక కాలం లో చేస్తామని చెప్పింది. కానీ ప్రతి రైతు కి 2 లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి 41 వేల కోట్లలో కేవలం 13 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసారని, రైతు బంధు క్రింద ఎకరాకి 15 వేల రూపాయలు ఇస్తామని గడిచిన 22 నెలల్లో ఒకసారి రైతు భరోసా నిధులు ఎగొట్టి అరకొర గా వేయడం జరిగింది అని అన్నారు.అదేవిధంగా



13వ వార్డు మాజీ కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి గారు మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి క్రింద లక్ష రూపాయల తో పాటు తులం బంగ్గారం ఇస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు, ఆడపిల్లల కు స్కూటీ తో పాటు వృద్ధుల,వితంతు పెన్షన్లు 2 వేల రూపాయల నుండి 4 వేలు పెంచుతామని చెప్పి ఇప్పటికి కూడా కెసిఆర్ ఇచ్చిన 2 వేల రూపాయలు పెన్షన్ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి మాట తప్పడమే కాకుండా కనీసం యూరియా కూడా సప్లై చెయ్యలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇవే కాకుండా సద్దుల బతుకమ్మ కి రెండు చీరలు ఇస్తామని చెప్పి కూడా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి తెలంగాణా లోని అన్నీ వర్గాల ప్రజల మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రజలు గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ చైర్మన్ బండారి రవి,12 వ వార్డ్ అధ్యక్షులు మేనం రాజేందర్, నాయకులు పోలేవేనా అశోక్, మామిడి కుమార్,12వ,13వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

చిట్యాల, అక్టోబర్ 9 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో టై , బెల్టు లు, బ్యాడ్జీలను ఎంఈఓ రఘుపతి గురువారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పొగళ్ల మహేందర్ రెడ్డి, దేవ శ్రీధర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతో టై, బెల్టులు, బ్యాడ్జీలను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై , బెల్టులు, బ్యాడ్జీల కోసం కృషిచేసిన దాతలకు ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు బొమ్మ రాజమౌళి, ఉపాధ్యాయులు బుర్రసదయ్య, కూచనపల్లి శ్రీనివాస్, రామనారాయణ, ఉస్మాన్ అలీ, నీలిమ రెడ్డి, సరళ దేవి, కల్పన, విజయలక్ష్మి ృ, సుజాత, బుజ్జమ్మ, పిడి సూద్దాం సాంబమూర్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ ల సరలిని పరిశీలించిన డి.ఎస్.పి సంపత్ రావు

చిట్యాల, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల కు సన్నద్ధం కావాలని, గురువారం నుండి నామినేషన్ల పత్రాలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల కోసం అధికారులు ప్రక్రియను ప్రారంభించి, మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లో అందుబాటులో ఉన్నారు. డీఎస్పీ సంపత్ రావు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ ల ప్రక్రియ సరళని సందర్శించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, ఎంపీ ఓ రామకృష్ణ, ఎస్సై శ్రావణ్ కుమార్, ఎంఈఓ రఘుపతి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉనత్న శిఖరాలను అధిరోహించాలి

**-మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు**

**-హాస్టల్ విద్యార్థులకు క్రీడా వస్తువుల అందజేత**

మహదేవపూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వ ర్లు, మహాదేవపూర్ ఎస్ఐ కె. పవన్ కుమార్ మహాదే వపూర్ మండలకేంద్రంలోని బాలుర బిసి హాస్టల్ను విజిట్ చేసి, హాస్టల్ విద్యార్థులకు క్యారం బోర్డు, చెస్ బోర్డులు అందజేశారు. ఈ సంసర్భంగా సిఐ వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఉన్నతమైన ఆశయాలు పెట్టుకొని, ఆ దిశగా చదవాలని, క్రీడల వలన మానసిక ఆరోగ్యం బాగుంటుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. హాస్టల్ వార్డెన్ సాంబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడ్ తో నిలిచిన నియామకాలు, బదిలీలు పూర్తి చేయాలి

**యాజమాన్యాన్ని డిమాండ్ చేసిన**

**ఐఎన్టియు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త



సింగరేణి కంపెనీలో స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి కారణంగా నిలిచిపోయిన నియామకాలు, బదిలీలు మరియు ఉద్యోగ సంబంధిత అంశాలను వెంటనే పూర్తి చేయాలని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గురువారం యాజమాన్యాన్ని లేఖ ద్వారా కోరారు. కోర్టు ఎన్నికల కోడ్ పై విధించిన ఆంక్షలకు స్టే ఇచ్చిన నేపథ్యంలో, డిపెండెంట్ ఉద్యోగుల వారసులు మెడికల్ పూర్తి చేసుకొని నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న 373 మందికి వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఎంజీటీ మేనేజ్మెంట్ ట్రైనీ, అండర్ మేనేజర్ల నియామక పత్రాలను వెంటనే అందజేయాలని, గత మెడికల్ బోర్డులో "అన్ఫిట్" కానీ ఉద్యోగులకు రివ్యూ బోర్డు ఏర్పాటు చేసి త్వరితగతిన పునఃపరిశీలన జరపాలని, రెగ్యులర్ మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.మారు పేర్ల సమస్యలను పరిష్కరించి, డిస్మిస్ అయిన కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కింద అవకాశం కల్పించాలని, పెండింగ్లో ఉన్న విజిలెన్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంకా సింగరేణి వ్యాప్తంగా నిలిచిపోయిన అంతర్గత బదిలీ విధానాన్ని పాత పద్ధతిలోనే మళ్లీ అమలు చేయాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశాలపై శుక్రవారం సింగరేణి సీఎండీ శ్రీ బలరాం నాయక్ తో సమావేశమై చర్చించనున్నట్లు జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు సబ్ స్టేషన్ మరమ్మతు పనులు శుక్రవారం చేస్తున్నందున విద్యుత్ వినియోగదారులకు సరఫరాకు ఆటంకం జరుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వాస్ రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జంగేడు సబ్ స్టేషన్ పరిధిలో పనులు చేపడుతున్నందున వినియోగదారులు సహకరించాలని, అదే విధంగా రైతులు తక్కువగా వ్యవసాయ బోర్లు వినియోగించుకోవాలని కోరారు.



## ఎన్నికల వాయిదాతో ఆశావాహులలో చిగురిస్తున్న ఆశలు

**జీవో నెంబర్ 9 ని వ్యతిరేకిస్తూ హైకోర్టు స్టే**

**నాలుగు వారాలు స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా**

**పాత రిజర్వేషన్ లతో ముందుకెళ్లే యోచనలో ప్రభుత్వం...!?**

చిట్యాల, అక్టోబర్ 9 ప్రభాతవార్త:




స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇచ్చిన స్టే తో నిలిచిపోయింది. అయితే 42 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వం ఇంతకాలం అయోమయంలో ఉంది. అసెంబ్లీలో, శాసనమండలిలో తీర్మానం చేసినప్పటికీ రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపలేదు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిల్లు ఆమోదం పొందినట్టే, అయితే సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టులో తోషి పుచ్చిన సంగతి తెలిసిందే, ఒకవేళ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపి ఉంటే, అప్పుడు ప్రభుత్వం నోటిఫై చేసి ఉండేది. గడువులోగా ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుంది. ప్రత్యేక నోటిఫై చేయాల్సిన అవసరం లేకుండా ఉండేది. బీసీ గణన ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు 57.6 శాతం ఉన్నట్లుగా ప్రభుత్వం నోటిఫై చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ లు వ్యతిరేకంగా వచ్చిన ఆశావాహులు, తమకు అవకాశం ఉంటుందో అనే కోణంలో ఆలోచిస్తూ ఆశల పల్లకిలో తేలి ఆడుతున్నారు. అయితే ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లపై రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీచేసిన జీవో నెంబర్ 9పై మొదటినుండి అనుమానాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి, ప్రభుత్వం ఆశించిన మేరకు హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా రావడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అయోమయం నెలకొంది. హైకోర్టు తీర్పును అనుసరించి, ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల కమిషన్ భావిస్తుంది. అయితే పాత రిజర్వేషన్లను అనుసరించి, ఎన్నికలకు వెళితే, బీసీల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చే ప్రమాదం పొంచి ఉందని ప్రభుత్వం భావిస్తుంది. రెండు రోజులుగా హైకోర్టు తీర్పుకు ఎదురుచూసిన ప్రభుత్వానికి చుక్కెదురైంది. ఎన్నికలలో రిజర్వేషన్లను అనుసరించి, పోటీ చేసే వ్యక్తుల ఆశల పై హైకోర్టు స్టే తో నీళ్ల చల్లినట్లు అయింది. ఇప్పటికే గ్రామాలలో రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన పోటీదారులు విందులు వినోదాలు చేస్తూ ప్రచార కార్యక్రమాలకు సర్వం సిద్ధం చేసుకున్నారు. కుల సంఘాలను, స్నేహితులను, బంధువులను కలిసి తమకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. ఎన్నికల ఖర్చులకు సైతం డబ్బులను సిద్ధం చేసుకున్నారు. హైకోర్టు స్టే తో పోటీదారులంతా నిరుత్సాహానికి గురయ్యారు. ఇచ్చిన రిజర్వేషన్లను రద్దుచేసి పాత పద్ధతిలో రిజర్వేషన్లను అమలు చేస్తే తమకు న్యాయం జరుగుతుందని, ఆశావాహులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. సాధ్యాసాధ్యాలపై కోర్టు స్టే వికెట్ అయ్యేవరకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం ఎదురుచూడాల్సిందే నని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# సమాజంలో జర్నలిస్టుల సేవలు ఎనలేనివి

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రతి క్షణం సమాజహితం కోసం ముందుంటూ జర్నలిస్టులు అందించే సేవలు ఎనలేనివని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాఘవపూర్‌లో గల బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీ నాయకులతో గురువారం ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు చూపుతున్న చొరవ వెలకట్టలేనివని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై అక్షరూపంలో యుద్ధంచేసి ఉద్యమానికి జర్నలిస్టులు చేయూతనందించారని గుర్తు చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వార్తల రూపంలో తెలియజేయడానికి, అనుక్షణం వార్త సేకరణ కోసం పరితపించే నిత్యాన్వేషులు పాత్రికేయులని అభివర్ణించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి ఆరెళ్లి మల్లేష్, సహాయ కార్యదర్శులు కత్తెర్ల తిరుపతి యాదవ్, సీనియర్ జర్నలిస్టులు అంకరి




ప్రకాష్, కాల్వ రమేష్, కలెసెట్టి రాజు, కీర్తి రమేష్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ గౌడ్, షాబీర్ పాషా, మాచర్ల వంశీ క్రిష్ణ, సాబీర్ పాషాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఉప్పు రాజకుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెంచాల శ్రీధర్, కొయ్యడ సతీష్, చొప్పరి అన్వేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, బిఆర్ఎస్‌వి కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, మోబిన్, లవన్ కుమార్, చొప్పరి అన్వేష్, వెన్నం రవీందర్, మనోజ్, పూదరి చంద్రశేఖర్, బిక్షపతి, జావిద్ ఖాన్, ముఖీమ్, కుక్క మనోజ్, బెక్కం ప్రశాంత్ తదితరులున్నారు.

## హాస్పిటల్ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని ప్రజాసంఘాల కార్యాలయంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రి మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల సమావేశం గురువారం జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ మంథని ప్రభుత్వ ఆసుపత్రి మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో శ్రమ దోపిడికి గురవుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన హక్కులు వీరికి అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు మంథని లింగయ్య, సీఐటీయూ నాయకులు బావు రవి, ఆసుపత్రి కార్మికులు చంద్రయ్య, శ్రావణ్, అనిల్, భరత్, శ్రీకాంత్, రమాదేవి, స్వరూప, లక్ష్మి, పూర్ణిమ రజిత పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో నిర్మాణాత్మక సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, ఆర్జీ 1 వివిధ విభాగాల అధికారులతో ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం ఏరియా స్థాయి నిర్మాణాత్మక జరిగింది. ఈ సందర్భంగా గత నెలలో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయాలపై అందులో కొన్ని జరగాల్సి ఉండగా వాటిపై మాట్లాడారు. అదేవిధంగా పలు సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 5వ ఇంక్లయిన్ ఏరియాలో ఖాళీగా ఉన్న కమ్యూనిటీ హాల్‌ను రిపేర్ చేసి నడపాలని, జిడికె 11వ గనికి వెళ్లే మార్గంలో సిసి రోడ్డు నిర్మించాలని, పవర్ హౌస్ కాలనీ, జిఎం కాలనీ, గాంధీనగర్‌లలో డంపింగ్ యార్డ్‌లో ఉన్న కుండీలు పెద్దగా కట్టివ్వాలని, యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు 190 మస్టర్లు 3 సంవత్సరాలు ఉండాలని ఉందని, ఇది లేకుండానే ఎల్లిజిబుల్ ఇవ్వాలని తదితర సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, ఆరెల్లి పోశం, అధికారులు రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, ఎల్.రమేష్, బీమా, జితేందర్ సింగ్, వరప్రసాద్, నాయకులు రంగు శ్రీను, మహేష్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు తదితరులున్నారు.

## ప్రజాస్వామిక తెలంగాణకై ఏర్పడిందే తెలంగాణ ప్రజా ఫ్రంట్

జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజాస్వామిక తెలంగాణకై ఏర్పడిందే తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) అని జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య అన్నారు. టిపిఎఫ్ 16వ ఆవిర్భావ దినం సందర్భంగా పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద గురువారం జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్‌లు మాట్లాడారు. లౌకిక, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం, మతోన్మాద శక్తులకు వ్యతిరేకం గా పోరాడుదామని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండిద్దామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో విఫలమైందని, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేసి రైతులను, వ్యవసాయ కూలిలను, కార్మికులను, నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బూపెల్లి సుధాకర్, కొంతం రాజు, కాంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 5ని సందర్శించిన జిఎం సిపిఅండ్‌పి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5ని జిఎం సిపిఅండ్‌పి ఎ.మనోహర్ ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యూపాయింట్ నుంచి ప్రాజెక్ట్‌లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని పరిశీలించారు. ప్రాజెక్ట్‌లో బొగ్గు ఉత్పత్తి, ఉద్పాదకత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రక్షణకు అధికార ప్రాధాన్యత ఇస్తూ నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని, బొగ్గు నాణ్యతను పెంపొందించుకోవడానికి కావాల్సి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాంమోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, గని మేనేజర్ అనిల్ గబాలే, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, రక్షణాధికారి పొనగోటి శ్రీనివాస్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమోళి ఉన్నారు.

## నిలిచిన నియమకాలు, బదిలీలను వెంటనే పూర్తి చేయాలి

ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్‌తో సింగరేణిలో నిలిచిన నియామకాలు, బదిలీలను వెంటనే పూర్తి చేయాలని యాజమాన్యాన్ని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యాజమాన్యానికి ఒక లేఖ పంపారు. కోర్టు ఎన్నికల కోడ్‌పై విధించిన ఆంక్షలకు స్టే ఇచ్చిన నేపథ్యంలో డిపెండెంట్ ఉద్యోగుల వారసులు మెడికల్ పూర్తి చేసుకొని నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న 373 మందికి వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఎంజీటీ మేనేజ్మెంట్ ట్రైనీలు, అండర్ మేనేజర్లు నియామక పత్రాలను వెంటనే అందజేయాలని, గత మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ కానీ ఉద్యోగులకు రివ్యూ బోర్డు ఏర్పాటు చేసి త్వరితగతిన పునఃపరిశీలన జరపాలని, అలాగే రెగ్యులర్ మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మారు పేర్ల సమస్యలను పరిష్కరించి, డిస్మిస్ అయిన కార్మికులకు వన్ టౌన్ సెటిల్మెంట్ కింద అవకాశం కల్పించాలని, అలాగే పెండిగ్‌లో ఉన్న విజిలెన్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా నిలిచిపోయిన అంతర్గత బదిలీ విధానాన్ని పాత పద్ధతిలోనే మళ్లీ అమలు చేయాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశాలపై నేడు సింగరేణి సిఅండ్ఎండితో సమావేశమై చర్చించనున్నట్లు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

-స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణ స్వర్ణకార సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి రూ.20 లక్షలు మంజూరు చేయించినందుకు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయకుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంఘ భవనం నిర్మాణం కోసం తాము మంత్రి శ్రీధర్ బాబును కోరిన వెంటనే భవన నిర్మాణం కోసం రూ.20 లక్షలను మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తమ సంఘ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సంఘ నాయకుల ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు మంగళ తిరుమలేష్, పూసాల బాలాజీ, కొము రోజు వేణు, మూగల సత్యనారాయణ, ప్రకాష్, సిరికొండ నాగన్న, సిరికొండ ప్రవీణ్, శ్రీనివాస్ దేవరకొండ నాగన్న, కొండపర్తి వైకుంఠం, దశ రథం, నరహరి, గుండోజు భాస్కర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

**-- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ**

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ చందు, డిప్యూటి డిఎంహెచ్ఓ తో కలిసి జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, ఫార్మసీ రూమ్ ను, లేబర్ రూమ్, రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు విషయాల పై దిశా నిర్దేశం చేశారు. ఎన్సిడి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్సిడి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్



క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని, టిబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏసిఎఫ్ క్యాంప్ లు పెట్టి, స్పూటమ్ సంపూల్స్ ను సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే తీయించాలని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మహిళలందరూ పాల్గొనేలా చూడాలని, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బిపి, షుగర్ మందులు ప్రైవేటుగా వాడే వారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని, తద్వారా వారిని ఆర్థిక భారం నుంచి తప్పించవచ్చుని, ప్రభుత్వ మందులు సమర్ధవంతంగా పని చేస్తాయని పేర్కొన్నారు. అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ, ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయి కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆవోపా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*


ఆవోపా మండల శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమం గురువారం అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూర విజెందర్ రెడ్డి, విస్డమ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాదం సురేష్ బాబు, రావికంటి పవన్, ఆకినపల్లి శ్రీధర్, అల్లంకి శ్రీనివాస్, తాడిశెట్టి సురేష్, చిదురాల అర్చన లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ... ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే ఆవోపా ఈరోజు మమ్మల్ని ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందని, అందుకు జమ్మికుంట మండల ఆవోపా సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ్ల నగేష్, ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు, జమ్మికుంట ప్రముఖ వైద్యుడు ముక్క రాజేశ్వరయ్య, జోనల్ సభ్యులు, జిల్లా సభ్యులు, జమ్మికుంట మండల ఆవోపా సభ్యులు పాల్గొన్నారు.



## ఎస్ సి బి సి కాలనీలో మట్టి రోడ్డుతో అవస్థలు లోపించిన పారిశుద్ధం

*ధర్మసాగర్ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎస్సీ బీసీ కాలనీలో పారిశుద్ధం లోపించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువలలో ఉపయోగించిన మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం



వెదజల్లుతోందని దోమలు ఈగలతో విష జ్వరాలు డెంగ్యూ మలేరియా వంటివి వస్తున్నాయని డ్రైనేజీ సైడ్ కాలువల ప్రక్కన చేరిన పిచ్చి మొక్కలతో కాలనీ మట్టి రోడ్డు గుబురుగా నిండుకొని ఉందని నడవడానికి వీలు లేకుండా వర్షం వచ్చినప్పుడు బురద నీరు చేరి కాలనీవాసులకు అసౌకర్యంగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కు సీసీ రోడ్డు మంజూరు చేయమని కాలనీ పెద్దలు విన్నవించినప్పటికిని నిధులు లేవనే వంకతో దాటవేశారని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ఎస్సీ బీసీ కాలనీలోని మురుగు కాలువలను శుభ్రం చేసి ప్రజలను అనారోగ్యాల నుండి కాపాడాలని పిచ్చి మొక్కలను తొలగించాలని ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత మట్టి రోడ్లు ఉన్న స్థానంలో కాలనీలో సిసి రోడ్లు వేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## విహారయాత్రలో భాగంగా శ్రీ ముఖ్యనాథ స్వామి దేవస్థానం సందర్శన

*ధర్మసాగర్ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంముప్పారం గ్రామంలోని చరిత్రాత్మకమైన శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానంను గురువారం భవిష్య హనుమకొండ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు విహారయాత్రలో



భాగంగా సందర్శనకు వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ పునఃనిర్మాణం వ్యవస్థాపక ఛైర్మన్ శివసాని ప్రవీణ్ ఆలయం యొక్క చరిత్ర ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు.అదే విధంగా మన వారస్వత సంపదను ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనదే అని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ముఖ్యనాథస్వామి దేవాలయం చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను చూసి పర్యాటక ప్రాంతం ఎంతో ఆహ్లాదంగా ఉందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ముఖ్య నాథ స్వామి ఆలయ విహారయాత్ర సందర్శనలో ఉపాధ్యాయులు తీగల శ్రీధర్ జ్యోత్స్న రఘు సునీత నర్మద స్వప్న సరిత హరిక జోషిత శ్రీలత శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం యొక్క కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ వైద్యాధికారి నాగరాజు అవగాహన కల్పించారు. పల్స్ పోలియో కార్యక్రమం అక్టోబర్ 12వ తేదిన ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు నోటిలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఈరోజు పోలియో చుక్కలు వేసుకోని వారికి సోమ, మంగళవారాలు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# తొర్రూరు వార్త

## బీసీలపై రేవంత్ రెడ్డికి కపట ప్రేమ

*నర్సింహులపేట,అక్టోబర్ 09 ప్రభాతవార్త*

బీసీలపై రేవంత్ రెడ్డికి కాబట్టి కపట ప్రేమని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ అన్నారు.గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ..బీజేపీ వాస్తవాన్ని బీసీ సంఘాల నాయకులు ప్రజలు గమనిస్తున్నారని కేవలం కపట ప్రేమని రిజర్వేషన్ ను బూచిగా చూపించి ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నదన్నారు.బీజేపీ మొదటినుండి రిజర్వేషన్ ల కు మద్దతు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వ 50 సంవత్సరాల పాలనలో యాభై శాతం రిజర్వేషన్ మించకూడదని తీర్మానం చేసిన విషయం అందరికి తెలుసని కాంగ్రెస్ పార్టీ మాత్రం రిజర్వేషన్ 42 శాతం ప్రకటించి కేవలం బీసీ లను మభ్య పెట్టడానికి చేసిన



కుట్రలో భాగమే అన్నారు.దీనిలో న్యాయపరంగా చిక్కులు వస్తాయని కూడా కాంగ్రెస్ పార్టీకి తెలుసునని దీనిపై కాంగ్రెస్ పార్టీ బీసీ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ గెలువమనే ముందు నుండి బీసీ రిజర్వేషన్ లు ముందు పెట్టి మభ్యపెట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీకి వ్యక్తులను ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు.

## కాంగ్రేస్ బాకీ కార్డులను ఇంటింటికి అందిద్దాం

*నెల్లికుదురు,అక్టోబర్ 9, ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని అబద్దపు వాగ్దాలను ప్రజలకు ఇచ్చి,వాటిని అమలు పర్చడంలో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు స్దానిక సంస్దల ఓట్లకోసం ఇండ్ల ముందుకు వచ్చే వారిని నిలదీద్దామని మహాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు దంపతులతోపాటు పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో ప్రజలతో బాకిపడి ఉందని,కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఏఏ వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలుపర్చకుండా బాకిపడి ఉందో వాటన్నింటిని ఒకేచోట చేర్చి ముద్రించిన బాకీ కార్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అద్యక్షులు కెటిఆర్ ఇచ్చిన పిలుపులో బాగంగా గ్రామంలోని నాయకులు,కార్యకర్తలు ఇంటింటి వెళ్ళి కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో ఏలాంటి మోసం చేస్తుందో వివరించాలని సూచించారు.కాంగ్రేస్‌పార్టీ నాయకులు మీమీ ఇండ్ల ముందుకు ఓట్లకోసం వచ్చినప్పుడు ఈ బాకీ కార్డులను చూపించి నిలదీయాలని వివరించారు. కాంగ్రేస్ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం పొయిందని,ప్రజలు మెచ్చిన నాయకుడు కేసిఆర్‌కోసం ఎదిరిచూస్తున్నారని,స్దానిక సంస్దల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి మనుగడ లేదని,దీనితో కాంగ్రేస్ ఓటమి ఖాయమని, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు రెట్టింపు ఉత్సహంతో వచ్చే ఎన్నికల్లో విజయం దుందుబి మోగించాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,పులి రామచంద్రు,వెన్నాకుల శ్రీనివాస్,బత్తిని అనీల్‌గౌడ్, బీముడు,బిక్కు నాయక్,ఎండి రహిమాన్,ప్రశాంత్,అశ్విన్,ఎడ్ల మహేష్‌ల తోపాటు పలువురు పాల్గొన్నారు.



# బాకీ కార్డులు ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి

*గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డులను చూపించి నిలదీయాలని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుడు బానోతు శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బిఆర్ఎస్‌పార్టీ రూపొందించిన బాకీ కార్డులను ఆయన ఆవిష్కరించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ 22 మాసాలైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో బాకీలు ఉందని, గ్రామగ్రామాన ప్రజలందరికీ బాకీ కార్డులు పంపిణి చేసి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించేలా చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, మాజీ జెడ్పీటీసి



ఎండి కాసింలతో పాటు జలగం సంపత్‌రావు, ఆరె వీరన్న, రహీం, కటార్‌సింగ్, సుధాకర్‌రావు, ఎల్లయ్య, నర్సింహ, రామన్న, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిషత్ ఎన్నికలకు దాఖలు కాని నామినేషన్లు

*గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేసినప్పటికీ ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 17 ఎంపిటిసి స్థానాలకు, ఒక జెడ్పీటీసి స్థానానికి నామినేషన్లు స్వీకరించడానికి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపిడిఓ సత్యనారాయణల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసారు. ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ కొరకు ఆరు కౌంటర్లు ఏర్పాటు చేసారు. జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి, డిఎస్‌పి తిరుపతిరావులు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయ ప్రాంగణంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. అయితే స్థానిక ఎన్నికల రిజర్వేషన్‌కు సంబంధించి హైకోర్టులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఎవరు కూడా గురువారం నాడు నామినేషన్లు దాఖలు చేయలేదు. నోటిఫికేషన్ తర్వాత



తొలిరోజు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేసినప్పటికీ అదేరోజు సాయంత్రం ఎన్నికల ప్రక్రియపై కోర్టు స్టే ఇవ్వడంతో ఈ ప్రక్రియకు తెరపడింది.

## గూడూరులో ఒకచోట క్రీడామైదానంగా ఉపయోగించే ఖాళీస్థలం

వెలవెలబోతున్న క్రీడా మైదానాలు

*గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

మొన్నటి వరకు పలుచోట్ల క్రీడాకారులతో కళకళలాడిన క్రీడామైదానాలు నేడు వెలవెలబోతున్నాయి. సెలవులొచ్చాయంటే విద్యార్థులు, యువకులు క్రీడామైదానాలను చేరుకొని క్రికెట్, కబడ్డీ తదితర ఆటలు ఆడుతూ సందడి చేస్తూ కనిపిస్తారు. మొన్నటి వరకు పదిరోజుల పాటు ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో స్థానిక విద్యాసంస్థలతో పాటు వివిధ ప్రాంతాల్లోని విద్యాసంస్థలో చదువుకునే విద్యార్థులంతా ఇళ్లకు చేరుకొని పగలంతా ఆటల వైపు ధృష్టి పెట్టారు. దసరా పండుగను పురస్కరించుకొని కొన్ని యువజన సంఘాలు క్రీడోత్సవాలను కూడా నిర్వహించాయి.



దీంతో విశాలంగా కనిపించిన ఖాళీ స్థలాలన్నీ క్రీడా మైదానాలుగా మారిపోయాయి. సెలవులకై వచ్చిన విద్యార్థులందరూ క్రికెటర్ల అవతారమెత్తారు. చిన్న పిల్లలు మొదలుకొని ఉన్నతవిద్యనభ్యసిస్తున్న యువకుల వరకు క్రీడామైదానాలకు చేరుకొని క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ ఆటలు ఆడారు. విద్యాసంస్థల పునఃప్రారంభంతో మళ్లీ క్రీడామైదానాలుగా విలసిల్లిన ఖాళీస్థలాలన్నీ వెలవెలబోతున్నాయి.

## వర్థంతి వేడుకలు విజయవంతం చేయాలి

*గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

ఈనెల 12న గూడూరులో నిర్వహించనున్న ఆదివాసీ పోరాట వీరుడు కొమురంభీం 85వ వర్థంతి వేడుకలకు ఆదివాసీలు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా, మండల అధ్యక్షులు బొల్లి సారయ్య, లింగాల కిరణ్‌కుమార్‌లు కోరారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కొమురంభీం పోరాటాల ఫలితంగానే ఆదివాసీలకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటయ్యాయని, అలాంటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి ఆదివాసి బిడ్డ భాధ్యతగా తీసుకొని వర్థంతి వేడుకలకు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ నాయకులు తాటి సునీల్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

## ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా

**59వ వర్ధంతిడివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ**

*నల్గొండ టౌన్ అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

నల్గొండ పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు చేగువేరా 59వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ మాట్లాడుతూ.. విప్లవ వీరుడు చేగువేరా స్ఫూర్తితో డివైఎఫ్ఐ నిరుద్యోగ సమస్య పైన పోరాటం నిర్వహిస్తుంది. ఎక్కడ అన్యాయం జరిగిన ఎదిరించడానికి సిద్ధంగా ఉండు అని నినాదంతో పోరాటం చేసిన చేగువేరా యూత్ ఐకాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు పోకల శశిధర్, మాజి ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బీమాగాని గణేష్, డివైఎఫ్ఐ నాయకులు యెడ్ల తరుణ్, సుక్మార్, బూరుగు గోపీకృష్ణ, యాదగిరి, లక్ష్మణ్, గణేష్, నవీన్, రాకేష్, శివ, కిరణ్, శ్రీనివాస్, గణేష్ తధితరులు పాల్గొన్నారు




## దొంతి ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*కొత్తగూడ అక్టోబర్ 9 ప్రభాత వార్త*

ఇటీవల మాతృవియోగానికి గురైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ గంగారం మండలాల నాయకులు



గురువారం కలిసి పరామర్శించారు. వారి మాతృమూర్తి కాంతమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, బ్లాక్ అద్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, నాయకులు బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, వజ్జ సురేందర్, బోయినేని ప్రశాంత్ రెడ్డి. నోముల ప్రశాంత్, వల్ల పు రంజిత్ , చెన్నూరీ మహేందర్ లు పాల్గొన్నారు.

## బోడగుట్ట తండాలో పోషణ మాసోత్సవం

*కేసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవా*



మ్తండలంలోని పిక్లా తండా శివారు బోడగుట్ట తండా అంగన్వాడి సెంటర్లో గురువారం పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పోషకాలను అందించే 20 రకాల పిండి వంటలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ ఎస్ ప్రేమ జ్యోతి మాట్లాడుతూ చిన్నపిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వవద్దని, నూనె పదార్థాలు, చక్కెర, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉంచాలన్నారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలన్నారు. పిల్లల పెరుగుదల విషయంలో ఎప్పటికప్పుడు పోషకాహారం అందిస్తూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో తయారుచేసిన పదార్థాలను పిల్లలకు అందించారు. హాజరైన వారందరితో పోషకాహారం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గనె యాదగిరి, కార్యదర్శి ఇ.నివాస్ రెడ్డి, టీచర్ గానె పావన, అంగన్వాడి టీచర్లు జీ. నీల, టి. వాణి, ఈ. జ్యోతి, బి. సునీత, బి. స్వప్న, జి. పద్మ, ఆశ వర్కర్లు ఎం. నాగలక్ష్మి మ్ర, ఎస్. ఉపేంద్ర పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

## నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోషణలోపంతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు తెలిపారు..గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుర్రకాయలగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు పూల బొకే అందించి ఆమెకు స్వాగతం పలికారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ,"మీ పేరేంటి... నాకోసం ఎదురు చూస్తున్నారా?" అంటూ వారిని పలకరించారు. తరువాత ఆమె పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం 140 మంది చిన్నారులు పోషణలోపంతో బాధపడుతున్నారని, వారికి తగిన వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన పోషకాహారాన్ని అందించాలని ఆమె సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న బాలామృతం గురించి, అలాగే కిశోర బాలికలకు పంపిణీ చేస్తున్న పల్లి, మిల్లెట్ చిక్కీలువివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 8,550 మంది కిశోర బాలికలకు పల్లి, మిల్లెట్ చిక్కీలు అందిస్తున్నామని అధికారుల నుండి సమాచారం అందుకున్న ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ బావుందని సిబ్బందిని అభినందించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పోషణ మాసంలో భాగంగా సీమంతాలు చేసి ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ సుఖ ప్రసవాలతో పాటు ఆరోగ్య వంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని సూచించారు. అంతకు ముందు రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి వ్యాధులకు సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశాలకు ఆశా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు విచ్చేసిన ప్రభరి అధికారి పౌసమి బసుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సిపిఓ బాబురావు, ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి

## నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధనకు రైతులకు అవగాహన కల్పించాలని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి శ్రీమతి పౌసమి బసు పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆకాంక్షి త జిల్లాలో అభివృద్ధి సూచికలపై వైద్య, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమం, డి.ఆర్.డీ.ఏ, పశు సంవర్ధక శాఖల అంశాలపై సమగ్ర సమీక్ష జరిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశంలో పాల్గొని వివిధ రంగాల్లో జరుగుతున్న కార్యక్రమాల పురోగతిని వివరించారు.ప్రభరి అధికారి పౌసమి బసు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి పద్ధతులు అవలంబించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. అలాగే వైద్య, విద్యా రంగాల్లో గుణాత్మక మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజల జీవన ప్రమాణాలుమెరుగుపడాలని, ఆ దిశగా అధికారులు కార్యాచరణ కొనసాగించాలని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ఆదిశగా కార్యాచరణ కొనసాగించాలని జిల్లా అధికారులకుసూచించారు. ప్రతి శాఖ నిరంతరం పర్యవేక్షణ, సమగ్ర సమన్వయంతో అభి వృద్ధి కార్యక్రమాలను వేగవంతంగాఅమలు చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం... 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు రావాలి.... ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించాలి.. వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందుకు అభినందించారు.యాస్పిరేషన్ అంశాలల్లో రాష్ట్ర గవర్నర్ నుండి అవార్డు తీసుకోవడం పట్ల అభినందించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శ్రీ, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, మహిళా సిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీపీఓ బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, డీఈఓ రాజేందర్, పశు వైద్య శాఖ ఏడీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలం బుర్రకాయలగూడెం పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గురువారం బుర్రకాయలగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి శ్రీమతి పౌసమి బసు సందర్శించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థుల సంఖ్య గురించి వివరాలు తెలుసుకొని, ప్రస్తుతం 32 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే విద్యార్థుల సంఖ్య తగ్గిందని తెలిపారు.అదేవిధంగా గ్రామంలో వీధిదీపాలు, పారిశుద్ధ్య పనులు సక్రమంగా లేవని గ్రామస్థులు తెలియజేయగా, వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ఖైదీలు తమ హక్కులను వినియోగించుకోవాలి

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ఖైదీలు తమ హక్కులను వినియోగించు కోవాలని మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. గురువారం జిల్లాకేంద్రలోని సబ్‌జైల్‌ను సందర్శించి ఖైదీలతో మాట్లాడారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జైలులో న్యాయ సహాయకేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విచారణ ఎదుర్కొంటున్న నేరస్థులు ముద్దాయిలు కాదని వారి నేరం రుజువైన తర్వాతనే నేరస్థులుగా పరిగణిస్తారన్నారు. జైలులో ఉండి కోర్టు కేసుల విచారణ ఎదుర్కొంటున్న ముద్దాయిలు ధైర్యంగా ఉండి తమ నిర్ధోసిత్వాన్ని రుజువు చేసుకోవాలని అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలని సూచించారు. అనంతరం జైలులో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను జైల్ సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాస్‌ని అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు కాంగ్రెస్ మండల నాయకులు ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యేను పరామర్శించి పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నాయకులు తప్పేట అఖిల్, బండి దిలీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డ్

## -గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లాకలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :




ఆర్‌టీఐ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించినందుకు జనగామ జిల్లాకు బెస్ట్‌పెర్ఫార్మెన్స్ అవార్డు లభించగా అవార్డును రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అందుకున్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి.ఈ నేపథ్యంలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పీఐఓ, బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ క్రమంలో గవర్నర్ విష్ణు దేవ్‌శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అవార్డును అందుకున్నారు. ఆర్‌టీఐ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండ వ్యవహారిస్తున్నందుకు గాను బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా జనగామ జిల్లా ఎంపికైన సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఈ అవార్డును తీసుకున్నారు. జనగామ జిల్లాకు వివిధఅంశాల్లో అనేక అవార్డులు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా దిశానిర్దేశంలో వివిధశాఖల అధికారులుగా పని చేయడం గర్వంగా ఉందని అధికారులు హర్షం వ్యక్తంచేస్తూ కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపారు.ఎప్పటికప్పుడు ఆర్‌టీఐ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా... లేదా అని కలెక్టర్ రివ్యూచేసేవారని, ఈ సందర్భంగా అధికారులు తెలియచేశారు.